# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 3, సంచిక 11 | అక్టోబర్, 2023 | పుటలు 24

## Inside this issue …



| | |
|---|---|
| 2-4 | సమాజ వార్తవాహిని |
| 5-6 | కీర్తి కిరీటాలు |
| 7 | సంపాదకీయం, ముఖాముఖీ |
| 8 | బహిరంగ వేదిక |
| 9-10 | ఆలంబన క్షేత్రం |
| 11 | ఏ.ఐ.ఎస్.కే.ఏ. |
| 12 | తెలంగాణ |
| 12-14 | ఆంధ్ర ప్రదేశ్ |
| 15 | ఛత్తీస్గఢ్, ఇతర రాష్ట్రాలు |
| 16 | ఏ.ఐ.పి.ఎస్.కే.ఏ |
| 17 | కలం స్నేహితులు |
| 17 | వ్యవస్థాపక సీమ |
| 18 | వివాహ వేదిక |
| 19 | మన సంపదలు |
| 19 | ప్రతిభాస్థలి |
| 20 | మన యూట్యూబర్ లు |
| 21 | ఆరోగ్యమస్తు |
| 22 | భువన కరణం |
| 23 | భూగ్రహాన్ని కాపాడుదాం |
| 24 | ఐక్యవేదిక పేజీ |



## లేఖ పై అవగాహన

లేఖ త్వరలో 3 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న సందర్భంగా, విస్తృతంగా చదివే ఈ వార్తా "లేఖ" పై పాఠకుల నుంచి మేము ఆశించే అవగాహనను సమీక్షిద్దాం.

అవును. ముందుగా గమనించవలసిన విషయం **లేఖ ఒక వార్తాపత్రిక కాదు!** అందుకే వార్తా "లేఖ" అన్నాము. వార్తలుగా పరిగణించదగిన అంశాలు ఉన్నప్పటికీ, లేఖ యొక్క ముఖ్య ఉద్దేశం మన కుల సభ్యులు ఒకరితో ఒకరు పంచుకునే అన్ని సమాచారాల్నీ (ముఖ్యంగా వాట్సాప్ మరియు ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా) సేకరించి, అన్నింటినీ ఒక చోట ఉంచి, ప్రతి నెలా పాఠకులకు అందించడం.

పర్యవసానంగా, **లేఖకు విలేఖర్లు లేరు.** తత్ఫలితంగా, ఒక ముఖ్య కార్యక్రమం జరిగి, ఆ వివరాలను ఎవరూ పంచుకోకపోతే, ఆ కార్యక్రమ నివేదిక లేఖలో రాకపోవచ్చు. ఇది గమనించవలసిన విషయం: ఏదైనా కార్యక్రమంలో లేఖ బృందం నుండి ఎవరైనా హాజరైనంత మాత్రాన ఆ సంఘటన యొక్క "నివేదిక" లేఖలో కవర్ చేయబడుతుందనే గ్యారంటీ లేదు. ఏదైనా తప్పకుండా కవర్ అవ్వాలంటే, ఆ కార్యక్రమంతో సంబంధం ఉన్న ఎవరైనా ఆ నివేదికను ఎడిటోరియల్ బృందంలోని ఎవరికైనా పంపాలి.

మాకు తరచుగా వచ్చే మరో "ఫిర్యాదు", అంశాలకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదు: ముఖ్యమైన వార్తా అంశాలు మొదటి కొన్ని పేజీలలో కనిపించక, ఇతర పేజీలలో రావడం వలన విశిష్టత కోల్పోతున్నాయని. అయితే, ముందుగా చెప్పినట్టు, లేఖ ఒక వార్తాపత్రిక కాదు. మేము అనుసరించే ఒక నిర్దిష్ట నిర్మాణక్రమం ఉంది: మన యావత్ కులానికి ముఖ్యమైన అంశాలు 'సమాజ వార్థవాహిని' లో వస్తాయి. తరువాత 'కీర్తి కిరీటాలు' ద్వారా గుర్తింపుకు అర్హులైన వ్యక్తులు మరియు సమూహాలను కవర్ చేస్తాము. ఆ తరువాత వచ్చేవి పరోపకారశీలముగల అంశాలు 'ఆలంబన క్షేత్రం' లో. ఈ పేజీలలో కనిపించదగిన, **వార్తల ప్రాధాన్యత అనేది మా ఎడిటోరియల్ టీం యొక్క విచక్షణపై ఆధారపడి ఉంటుంది.** మేము అనుసరించే నిర్మాణక్రమానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది, వార్త యొక్క ప్రాముఖ్యతకు కాదు!

చివరగా, ఎవరు ఏది చెప్పినా, ఆత్మస్తుతి చేసుకున్నా ఎలాంటి యథార్థీకరణ చేయకుండానే లేఖ ప్రచురిస్తుందనే భావన తరచూ వ్యక్తమవుతోంది. దానికి మా ప్రతిస్పందన ఏమిటంటే, మేము పేర్కొన్నట్లుగా, ఎవరో ఎక్కడో పంచుకున్న విషయాలను సేకరించి ఏకీకరించడమే మా ప్రయత్నం. **నిజానిజాలు ధృవీకరించడానికి లేఖ బాధ్యత వహించదు.** ఏదైనా అనర్థంగా ప్రచురించడం జరిగిందని ఎవరైనా భావిస్తే, వారు సరైన దృక్పథాన్ని తెలియజేస్తూ మాకు రాస్తే దానిని కూడా ప్రచురించడానికి సంతోషంగా, తప్పకుండా పరిగణిస్తాము.

పైన ఇచ్చిన వివరణ లేఖ పై సరైన అవగాహనకు, అనుమానాల నివృత్తికి దోహద పడుతుందని ఆశిస్తున్నాము. ప్రియ పాఠకుల ఆదరణతో లేఖ తన అద్భుతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని కోరుకుంటున్నాము.

*- శేఖరమంత్రి నరహరి నాథ్*

*సభ్యులు, శిష్టకరణం ఐక్యవేదిక మరియు*

*వ్యవస్థాపక ప్రచురణకర్త, లేఖ*

## కొన్ని అస్వీకారాలు


ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).


www.skiv.online

# సమాజ వార్తవాహిని

## ఉపాధ్యాయ దినోత్సవ సన్మాన గ్రహీతలు



1. భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారి చేతులమీదుగా సెప్టెంబర్ 5 వతేదీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు అందుకున్న శివాజి పాలెం జీవీయంసీ పాఠశాలలో ఉపాధ్యాయినిగా ఉత్తమ సేవలు అందిస్తున్న శ్రీమతి మురహరిరావు ఉమాగాంధి గారికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ వారు ఇటువంటి మరెన్నో గొప్ప అవార్డులు పొందాలని వారి శిక్షణలో ఎంతో మంది పిల్లలు ఉన్నతాశయాలతో ఎదగాలని లేఖ ఆశిస్తుంది.



2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖామాత్యులు శ్రీ బొత్స సత్యనారాయణ గారిచే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు పొందుతున్న విజయనగరం జిల్లా రేగిడి ఆమదాలవలస మండలం రేగిడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (పాఠశాల సహాయకురాలు) జీవశాస్త్రం ఉపాధ్యాయిని శ్రీమతి బూరవెల్లి (W/O balivaada Venkataramana, Eng Asst) ఉమామహేశ్వరి గారు.



3. శ్రీమతి బగ్గాం హేమలత గారు, జడ్ పి హైస్కూలు రాజాం, రాజాం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని గా అవార్డు అందుకున్నారు.




4. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రాజాం అప్పలనర్సయ్య తలసదా, సంతకవిటి.



5. విజయనగరం జిల్లా మెంటాడ మండలం, జి.జి.వలసలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న శ్రీ బగ్గాం గోపీ నరశింగరావు గారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా గౌ. కలెక్టరు గారి చేతులమీదుగా పురస్కారాన్ని స్వీకరించారు



6. శ్రీ గండ్రేటి సురేష్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా గౌరవనీయులు విశాఖ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు



7. వెదురుపర్తి జెడ్పీ హైస్కూల్లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కంటిమహంతి సబిత లక్ష్మి, ఇంగ్లీష్ మీడియం రాష్ట్ర ప్రత్యేక పురస్కారానికి పది మంది ఎంపికగా, వీరిలో ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి సబితలక్ష్మి ఒక్కరికే పురస్కారం లభించడం విశేషం.

8. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డీ "కుదమ" కు టీచర్స్ డే సత్కారం... శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు మండలం, కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పనిచేస్తున్న కుదమ తిరుమలరావును, ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. 2009లో రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ గారి చేతుల మీదుగా పురస్కారం పొందిన కుదమ తిరుమలరావు,





9. డా. శిఖా చందర్, సహాయ ప్రొఫెసర్, సెయింట్ ఫ్రాన్సిస్ ఉమెన్స్ కాలేజీ, బేగంపేట్, హైద్రాబాదు కు ఉత్తమ ఫాకల్టీగా సన్మానం.



10. శ్రీ సదాశివుని వెంకట సత్యారావు ని (జూనియర్ లెక్చరర్ ఇన్ కామర్స్, బాలయోగి గురుకుల కళాశాల, పాలకొండ) గురుపూజోత్సవంనాడు ఆత్మీయసత్కారం చేసిన కళాశాల విద్యార్థులు.

11. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీమతి సింగుమహంతి సులేఖ.

12. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీమతి మానాపురం శ్రీదేవి.

13. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ ఉరిటి రవి శంకర్ (హెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్, మందరాడ).

14. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీమతి B. (పక్కి) హేమలత (School Assistant, ఇంగ్లీష్, జెడ్ పీ బాలికల ఉన్నత పాఠశాల, సారధి).

15. కార్పొరేషన్ చైర్పర్సన్ టీచర్స్ డే సత్కారాలు. పూర్తి వివరాలు 14వ పేజీ లో


ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా
పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన ఐదుగురిని ఘనంగా సత్కారం
చేసిన శిష్ట కరణ కార్పోరేషన్ చైర్ పర్సన్ అనూష పట్నాయక్
పెద్దలందరికీ సత్కారం చేయడం నా అదృష్టం
నా తండ్రే నా గురువు.. నా దైవం...
కన్నీటి పర్యంతమైన ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ కార్పొరేషన్ చైర్పర్సన్ అనూష పట్నాయక్

# సమాజ వార్తవాహిని

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ లో శిష్టకరణాలు

**పర్యావరణ పరిరక్షణ, సనాతనధర్మ పరిరక్షణ ధ్యేయంగా వినాయక చవితి పండగ సమయంలో 16-9-2023 నుండి 18-9-2023 వరకు విశాఖపట్నం జిల్లాలోని వివిధ ప్రాంతాలలో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా భక్తులకు పంపిణీచేసి అందరిప్రశంసలందుకున్న మనవారు.**

**1) కూర్మన్నపాలెం సంఘం వారు శిష్టకరణం కుటుంబాలకు మట్టి వినాయక ప్రతిమలు అందజేత:-** విశాఖపట్నం జీవీఎంసీ 88, 87, 86 వార్డులలో పంపిణీ. ఈ కార్యక్రమానికి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమిషన్ కార్యదర్శి మంత్రి శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశిష్ట కరణం సంఘం ఉపాధ్యక్షుడు శేఖర్ మంత్రి శ్రీనివాస్ పట్నాయక్ సుమారు 100 మట్టిగణాధిపతి విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు గంగవరం గోపి, కార్యదర్శి సత్యారావు, జిల్లా కార్యదర్శి మంత్రి నర్సింమూర్తి, ఎం. శ్రీనివాస్ పట్నాయక్, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

**2} శిష్టకరణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ:-** 17-9-2023 ఆదివారం కరూర్ వైశ్య బ్యాంకు గజపతినగరం దగ్గర విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రేగ సురేష్ ( గోవింద) అందించిన వినాయకుని మట్టి ప్రతిమలు, వినాయక వ్రతకల్పములు అందరికీ ఉచితంగా పంచడం జరిగింది.ఈ కార్యక్రమం ఉద్దేశించి రాష్ట్ర శిష్టకరణ సంఘం ఉపాధ్యక్షులు సుధాకర్ పట్నాయిక్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మట్టి విగ్రహాన్ని పూజించడం వల్ల నదులు సముద్రాలు




చెరువులు లో ఉన్న నీరు కలుషితం కాకుండా కాపాడగలమన్నారు. ఎ.ఐ.ఎస్.కె కార్యదర్శి శ్రీ నాగభూషణం మాష్టారు పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని వినాయక చవితి సందర్భంగా ఈ మట్టి విగ్రహాలు పంపిణీ కార్యక్రమం చాలా శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమం నకు వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీ మండల సురేష్, శ్రీ బగ్గాం దామోదర్, అభిమానులు పాల్గొన్నారు.

**3) శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కీర్తి పట్నాయక్** ఆధ్వర్యంలో కూడా కొనసాగుతున్న మట్టి వినాయకుని విగ్రహాలు:- సొంత నిధులతో మురళి నగర్ లో మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ చేయడం జరుగింది.



**4) శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్ట్ మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ కార్యక్రమం:-**



గురువారం 14-9 -2023 ఉదయం ఉదయం 10 గంటలకు విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం లో ఆనందపురం మండలంలో గంభీరం గ్రామంలో బిజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు, ట్రస్ట్ చైర్మన్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథరాజు పాల్గొని, కార్యక్రమంలో భాగంగా ప్రసాదరావు పట్నాయక్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన 1000 మట్టి వినాయక విగ్రహాల మరియు హనుమాన్ జెండాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావర్ణాన్ని కాపాడడం కోసం, నదులు, సముద్రాలు, చెరువులలో నీరు కలుషితం అవ్వకుండా, వినాయక చవితి సందర్భంగా, అందరూ ఇళ్లల్లో, మట్టి విగ్రహాలను పూజించాలని, ఆ మట్టి విగ్రహలను ఉచితంగా ప్రతి సంవత్సరం శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం, చాలా శుభ పరిణామం అన్నారు.

**5) అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ లో, మదర్ తెరిసా కిడ్స్ స్కూల్**



తల్లిదండ్రులకు మరియు అయ్యన్నపేట జంక్షన్ పరిసర ప్రాంత ప్రజలకు సుమారు 300 మట్టి వినాయక విగ్రహాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమం మదర్ తెరిసా సేవా సంఘం బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ & అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం, సంఘ సభ్యులు శ్రీనివాస్, అరుణ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.





**6) శ్రీమతి కూరాడ పావని, విశాఖపట్నం పలు ప్రాంతాలలో మట్టి వినాయకుల పంపిణీ లో.**

# సమాజ వార్తవాహిని

## తెలుగు భాషా దినోత్సవ వేడుకల వేడుకలలో మనవారు




1. విజయనగరం లో విజయ భావన సంస్థ నిర్వహణలో 28-8-2023 తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషకు గొడుగు గిడుగు ఆనే విషయంపై ప్రసంగిస్తున్న శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్.




2. విజయనగరంలో శేఖరమంత్రి ప్రభాకర్. 27-8-2023 న విజయభావన సంస్థ వారి సత్కారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా.

3. విశాఖపట్నంలో 2023 ఆగస్టు 29న ఆంధ్ర విశ్వకళా పరిషత్ నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమానికి శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ హాజరయ్యారు.



4. తెలుగు భాషా చైతన్య సమితి, లక్ష్యసాధన ఫౌండేషన్ మరియు పాలడుగు నాగయ్య కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో గిడుగు & కాళోజీ జయంతి సందర్భంగా సిటీ లైబ్రరీలో డా. రాధాకుసుమ ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనం, "మాతృభాష అమలు - సాధ్యాసాధ్యాలపై సదస్సు" లో కాళోజీ నారాయణరావుపై కవితనాలపించిన శరత్కవి కి ప్రముఖ సాహితీ వేత్తలచే సన్మానం.



5. కడుములో ఘనంగా తెలుగు భాషా, మరియు క్రీడల దినోత్సవం. శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు మండలం, కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతిని, మరియు ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు గొర్లె తిరుమలరావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి.

6. తెలుగు భాష దినోత్సవ వేడుకలను చిత్తూరు నందు నిర్వహించిన నవ్యాంధ్ర రాష్ట్ర రచయితల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కరణం విమల.

7. తెలుగు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విజయనగరం జీయర్ కాంప్లెక్స్ లో జరిగిన తెలుగుశ్రీ భాష వారోత్సవాలలో తే. 27-08-2023 న బెహరా ఉమామహేశ్వర రావును సత్కరించారు.



## శిష్టకరణ జాతిగీతం పోటీ ఫలితాలు

మాకు మొత్తం 25 ఎంట్రీలు వచ్చాయి. వాటిని న్యాయనిర్ణేతలు, నిర్వాహకులు క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి విజేతలను ఎంపికచేయడం జరిగినది. మన శిష్టకరణ గేయ రచయితలు కవులు పంపిన 25 గీతాలు బాగున్నాయి. వాటిలో విజేతలను ఎంపికచేయడం కష్టమైనది. అయితే ఒకటిరెండు గీతాలలో తప్ప ఏ గీతంలో కూడా శిష్టకరణ యువతకు దిశానిర్దేశం చేసే లిరిక్స్ కనిపించలేదు. మొదటి ఐదు ఉత్తమగీతాలు ఎంపికచేసిన తరవాత న్యాయనిర్ణేతలు మరొక ఆరు గీతాలను కూడా ఎంపికచేసి ప్రోత్సాహకనగదు బహుమతి అందజేయాలని నిర్ణయించడం జరిగినది. ఆ విధంగా విజేతలు పదకొండుమంది పేర్లు ప్రకటించుటకు సంతోషించుచున్నాము.

**విజేతలు**

మొదటి బహుమతి: డా. డబ్బీరు గోవిందరావు రూ 516/-

రెండవ బహుమతి: శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు ..రూ 416/-

మూడవ బహుమతి: డా. డివిఆర్ మూర్తి (శరత్కవి) ..రూ.316/-

నాల్గవ బహుమతి: శ్రీ మోటూరి నారాయణ రావు ..రూ.216/-

ఐదవ బహుమతి: శ్రీ బలివాడ హరిబాబు ..రూ.116/-

**ప్రోత్సాహక బహుమతులు (6)**

శ్రీ పి లక్ష్మణ్ రావ్ ..రూ 100/-

శ్రీ కె వి రాజారావు ..రూ 100/-

శ్రీ టి పి ఆర్ పట్నాయక్ ..రూ 100/-

శ్రీమతి జే విజయకుమారి ..రూ100/-

శ్రీ పట్నాయకుని రామకృష్ణారావు (రామతాత).. రూ 100/-

శ్రీ యన్ హేమచంద్రపట్నాయక్ ..రూ100/-

వీరికి అభినందనలు

పాల్గొన్న వారందరికి ధన్యవాదాలు.

పాల్గొన్నవారి గీతాలన్నిటిని ఒకచోట పొందుపరిచి పిడియఫ్ గా తయారుచేసి కొద్దిరోజులలో గ్రూపుల్లో పెట్టడం జరుగుతుంది.

బహుమతులు పొందినవారందరూ తమ గూగుల్ పే / ఫోన్ పె నెంబరు 9966074808 కి వాట్సాప్ లో పంపినచో నగదు బహుమతి పంపించడం జరుగుతుంది.

***- పోలుమహంతి ఉమామహేశ్వరరావు***
సాహితీవేత్త, శ్రీకాకుళం

***-- సదాశివుని లక్ష్మణరావు***
విశాఖపట్నం

# కీర్తి కిరీటాలు

## కోస్టల్ లైన్ లో శ్రీ కొండలరావు




వాండ్రంగి స్వస్థలం పొందూరు వాస్తవ్యులయిన మన శిష్టకరణ సాహితీవేత్త, విద్యావేత్త, రిటైర్డు తెలుగు పండిట్, గ్రామనామాల గురించి పరిశోధనాత్మక పుస్తక రచయిత అయిన శ్రీ వాండ్రంగి కొండలరావు గురించి విపులంగా కోస్టల్ లైన్ పత్రికలో రాసారు. అందరూ చదివితీరవలసినదే. వారు రాసిన ఊరు-పేరు పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ ప్రామాణికంగా, రిఫరెన్స్ పుస్తకంగా తెలుగు రచయితలందరూ పరిగణిస్తారు. ఇది ఎంతో గర్వకారణం. వీరికి అభినందనలు.

## డా. జి యస్ పట్నాయక్ కు ఎన్.వై.సి గ్రీన్ స్కూల్ ఆహ్వానం

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం రాయపూర్ వాస్తవ్యులు, శిష్టకరణ ప్రముఖులు, విద్యావేత్త, జేవియర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత అయిన డా. జి యస్ పట్నాయక్ గారిని ఎన్.వై.సీ. గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్ 2023 లో పాల్గొనవలసినదిగా న్యూ యార్క్కు చెందిన కార్నెల్ విశ్వవిద్యాలయం వారు ఆహ్వానించారు. 15-9-2023 నాడు వారి ఆహ్వానంమేరకు కాన్ఫరెన్స్ లో ప్రసంగించేందుకు వెళుతున్న మన డా. జి యస్ పట్నాయక్ గారికి అభినందనలు.



**Dr. G S Patnaik to address 7th NYC Green School Conference 2023**

Raipur, Sep 02: Dr. G S Patnaik, Chairman of St. Xavier's Chain of Schools, has been invited to address the 7th NYC Green School Conference 2023 to be held on 15th September at Cornell University in New York.

The NYC Green School Conference 2023 is taking place on the sidelines of the 78th United Nations General Assembly session. It is a premier event dedicated to exploring and advancing sustainable educational practices. The conference aims to inspire meaningful change in educational institutions across the United States by bringing educators, administrators, policymakers, and innovators together.

With a visionary approach to education, Dr Patnaik has led the St. Xavier's Chain of Schools to the forefront of innovative educational practices, emphasising environmentally-conscious initiatives and holistic student development. As the conference aims to inspire and facilitate discussions on green education, Dr Patnaik's insights will undoubtedly enrich the discourse.

His address will shed light on the pivotal role that educational institutions play in cultivating a sustainable future, the challenges they face, and the innovative solutions they can implement.

"We are truly honoured to have Dr G S Patnaik as a speaker at this year's NYC Green School Conference," said Virendra Rawat, the Conference Mentor. "His experience and dedication to promoting sustainable education will provide invaluable insights to our attendees, furthering the mission of the conference to drive positive change in the education sector."


Dr Patnaik expressed his enthusiasm, saying, "I am excited about the opportunity to address such a distinguished gathering of educators and advocates for sustainable education. Through collaborative efforts like these, we can pave the way for a more environmentally-conscious and responsible approach to education."

The conference will provide a platform for attendees to exchange ideas, explore innovative teaching methods, and develop actionable strategies to integrate sustainability into educational practices.

## చి. నీహారిక క్విజ్ పోటీల్లో విజేత



Stratascm వారు నిర్వహించిన జాతీయస్థాయి ఇండిపెండెన్స్ డే క్విజ్ పోటీలలో రాజమండ్రికి చెందిన శ్రీ డబ్బీరు జానకిరాం గారి అమ్మాయి చి. డబ్బీరు నీహారిక విజేతగా నిలిచి బహుమతినందుకున్నారు. వీరికి అభినందనలు.






## జాతీయ ప్రతిభా అవార్డు అందుకున్న శ్రీ శ్రీకాంత్




అర్పిత కల్చరల్ అండ్ సోషల్ వాలంటరీ ఆర్గనైజేషన్, హైదరాబాద్ 22వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా జాతీయ ప్రతిభా అవార్డు శ్రీ వకుళాభరణం చేతుల మీదుగా అందుకున్న సహజ కవి శ్రీ డబ్బీరు శ్రీకాంత్ గారికి అభినందనలు.



## మెంబర్ ఆఫ్ బోర్డు ఆఫ్ స్టడీస్ మీటింగ్ గా నియామకం



విశాఖపట్నం కు చెందిన ఇంటర్ ఫీల్డ్ లాబొరేటరీస్ పరిశ్రమ లో ఛీఫ్ ఆఫ్ లేబరేటరీ గా ఉన్న శ్రీ పక్కి ఉమా వెంకట సతీష్ ని మెంబర్ ఆఫ్ బోర్డు ఆఫ్ స్టడీస్ మీటింగ్ ఇన్ కెమిస్ట్రీ డిపార్ట్ మెంట్ గా 4.9.2023 నాడు నియమించిన డా వి యస్ కృష్ణా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ యాజమాన్యం. వీరికి అభినందనలు

## శ్రీ సత్యప్రసాద్ చే ఆదివాసీ ప్రతినిధుల కు అభినందన




చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్, మరియు శ్రీ ఆర్. ప్రసాద్ (డబ్బీరు సత్యప్రసాద్ ) చేతుల మీదుగా ఆదివాసీ రైతుల వ్యవసాయ సహజ ఉత్పత్తుల కంపెనీ సీఈఓ ముక్కా రమేష్ ని, ఆదివాసీ ఎఫ్ పీ వో ప్రతినిధు లైన లోచల ధనుంజయ్, బొనంగి పార్వతి లను సన్మానించారు. ఎన్.జి.ఓ. ప్రతినిధులు భషీర్ మరియు గ్రామ స్వరాజ్య సమితి బద్ధి రాము పాల్గొని అభినందించారు.

## ఫరెవర్ మిసెస్ ఇండియా 2023 - శ్రీమతి దివ్య



రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఉన్న ఒక ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ ఫరెవర్ స్టార్ ఇండియా అవార్డ్స్ (ఎఫ్.ఎస్.ఐ.ఎ.) 23 -9-2023న నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో, ఫరెవర్ మిసెస్ ఇండియా 2023 కిరీటం గెలుచుకున్నారువిశాఖపట్నంలోని గాజువాకకు చెందిన శ్రీమతి బెహరా దివ్య (గాజువాక సిస్టాకరణం సంఘం సభ్యులు) గెలుచుకున్నారు. అంతకుముందు 2013లో మిస్ ఆంధ్రా యూనివర్శిటీ విజేతగా నిలిచారు.

ఆమె అంతకుముందు జూలై 2023లో జరిగిన పోటీలలో విశాఖపట్నం స్థాయికి ఎంపికై, పోటీలలో జాతీయ స్థాయికి అర్హత సాధించారు. అభినందనలు.

## శ్రీ కిషన్ రెడ్డి చే బ్యాంకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందచేత

చి. శేఖరమంత్రి సందీప్ బ్యాంక్ పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఈ మధ్యనే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఉద్యోగం సంపాదించి, కేంద్ర మంత్రివర్యులు శ్రీ కిషన్ రెడ్డి చేతులమీదుగా ఉద్యోగ నియామక ఉత్తర్వులు తీసుకొన్న సందర్భంగా చి.సందీప్ కు అభినందనలు. చి.సందీప్ శ్రీ బాసూరి శ్రీనివాస్, వైజాగ్ వారి మేనల్లుడు.



# కీర్తి కిరీటాలు

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో రెండవస్థానం



పార్వతీపురం వాస్తవ్యులు శ్రీ బోగెల దుర్గాప్రసాద్ గారి కుమారుడు చి. బోగెల లక్ష్మణ్ కుమార్ జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా కొత్తవలసలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో రెండవస్థానం కైవసంచేసుకుని షీల్డునందుకున్నాడు. ఇతను భోగెల నాగ భూషణ రావు మనవడు. అభినందనలు.

## శ్రీ వెంకటేష్ చే ఈనాడు డైలీ లో స్టడీ మెటీరియల్




ఈనాడు డైలీలో పోటీ పరీక్షల కోసం జీవశాస్త్రమునకు సంబంధించి మనకు నిత్యమూ తారసపడే పేరు మన శిష్టకరణ విద్యావేత్త, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కొర్లాం సాయి వెంకటేష్. ఇప్పటి దాకా కొన్ని వందల సార్లు వీరు తయారు చేసిన స్టడీ మెటీరియల్ ను ఈనాడు దినపత్రిక ప్రచురించింది. ఇతను శ్రీకాకుళం జిల్లాలోని తెట్టంగి గ్రామం వాస్తవ్యులు. ప్రస్తుతం తిరుపతిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## శ్రీ భువన్ కు సంఘ సత్కారం

సినీ హీరో, సహాయ నిర్మాత శ్రీ సాలూరు భువన్ (దామోదర పాత్రుని సందీప్)ను శిష్టకరణం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు శ్రీ దామోదరపాత్రుని వెంకటరామ గోపాలరావు కస్తూరి, కెమెరామెన్ సాలూరు భువన్ (దామోదర్ పాత్రుని సందీప్) తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ వాడాడ గణేశ్వరరావు, సంఘం నాయకులు, పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఈ గుర్తింపుకు శ్రీ భువన్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## డా. వెంకట సురేష్ కుమార్ కు డాక్టరేట్ పట్టా

విజయనగరం జిల్లా చీపురుపల్లి వంగపల్లిపేట వాస్తవ్యులు, అయిన డా. కుప్పిలి వెంకట సురేష్ కుమార్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గౌరవ డాక్టరేట్ పట్టాను ఇటీవలజరిగిన ఒక కార్యక్రమంలో ప్రదానంచేశారు. వీరికి అభినందనలు.

## అగ్ని బృందంలో శ్రీ ఆర్.కె.పట్నాయక్ కు సన్మానం



26 సెప్టెంబర్ 2023న అగ్ని ప్రోగ్రామ్ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ (1998-2023) సందర్భంగా, ప్రాజెక్ట్ కోసం పనిచేసిన అగ్ని టీమ్‌లోని అనుభవజ్ఞులందరినీ హైదరాబాద్‌లో సత్కరించారు. సత్కరించిన వారిలో శ్రీ ఆర్ కె పట్నాయక్ కూడా ఉన్నారు. అతను ఇంటరిమ్ టెస్ట్ రేంజ్ (ఐ.టి.ఆర్.), డి.ఆర్.డి.ఓ బాలాసోర్ / చాందీపూర్ (ఒడిశా) లో సీనియర్ సైంటిస్ట్‌గా పనిచేశారు మరియు అగ్ని క్షిపణి కార్యక్రమాలతో అనుబంధం కలిగి ఉన్నారు. 2016లో సైంటిస్ట్ G గా డి.ఆర్.డి.ఓ హైదరాబాద్ నుంచి పదవీ విరమణ చేసారు. భారత్ అభివృద్ధి చేసిన అగ్ని క్షిపణిని భారత రక్షణ బడ్జెట్ లో ప్రత్యేక కార్యక్రమంగా పేర్కొన్నారు. శ్రీ రామకృష్ణ పట్నాయక్ భువనేశ్వర్ వాస్తవ్యులు స్వర్గీయ శ్రీ కొండవలస నర్సింహులు పట్నాయక్ మరియు శ్రీమతి లలితాంబ వారి తనయుడు.



## హెడ్మాస్టర్ల శిక్షణా తరగతులలో బెస్టు పార్టిసిపేటెంట్




11-9-2023 నుండి 16-9-2023 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారి ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని CEDAR స్కూల్ ఆవరణలో జరిగిన హెడ్మాస్టర్ల శిక్షణ తరగతులలో పాల్గొన్న హెడ్మాస్టర్లలో మన శిష్టకరణాలకు చెందిన కవిటి మండలంలోని కవిటి ఒరియా స్కూల్ హెడ్మాస్టరుగా పనిచేస్తున్న శ్రీ లింగరాజ్ ప్రసాద్ పట్నాయక్ బెస్టు పార్టిసిపేంట్ గా నిలిచి ప్రశంసలందుకున్నందుకు అభినందనలు.

## NIIT, Trichy మరియు PSG, కోయంబత్తూరులో ప్రొఫెసర్ డా.భీమారావుకు సత్కారం

కెమికల్ ఇంజినీరింగ్ మరియు జాతీయ సెమినార్ సందర్భంగా, ఐ.ఇ.ఐ. ప్రెసిడెంట్, ఎన్.ఐ.ఐ.టి. ట్రిచీ డైరెక్టర్ సెప్టెంబరు 7న NIIT తిరుచురాపల్లిలో ప్రొఫెసర్ డా. రఘుపాత్రుని భీమారావుని సత్కరించారు.

ది ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఆఫ్ ఇండియా రాయల్ చార్టర్ సందర్భంగా, కోయంబత్తూరు స్థానిక కేంద్రం ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ డా. రఘుపాత్రుని భీమా రావుచే టెక్నికల్ టాల్క్‌ని ఏర్పాటు చేసి, సెప్టెంబరు 12వ తేదీన ఆయనను కోయంబత్తూరులోని పిఎస్ జి కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో మునుపటి ఛైర్మన్, ఛైర్మన్ మరియు ఇతరులు సత్కరించారు. అతనికి లేఖ అభినందనలు.





# సంపాదకీయం

## ఓబిసి కల సాకారం లో మలి అడుగులు...

సమస్త శిష్టకరణ జన బంధువులకు లేఖ హృదయపూర్వక నమస్సుమాంజలి.

దాదాపు ఒక నెల విరామం తర్వాత మరల సెప్టెంబరు-2023 ఓబిసి సాధనలో మరుపురాని నెలగా పరిగణిచవచ్చు. సెప్టెంబర్ 5వ తారీఖున ఒక ఎన్సీబీసీ హియరింగ్ 13 వ తారీకు నాడు జరిగిన ఒక ఎన్సీబీసీ హియరింగ్ లలో మన సంఘనాయకులు శిష్టకరణం సమాజమునకు బిసి ఓబీసీ ఆవశ్యకత గురించి వివరించిన తీరు శ్లాఘనీయం .

ఎన్సిబిసి మీటింగ్ లో గౌరవ రాజ్యసభ యం పి శ్రీ జివిఎల్ నరసింహారావు గారు, శ్రీకాకుళం యం పి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు, విజయనగరం యం పి శ్రీ బెల్లాన చంద్రశేఖర్ గారు, శ్రీకాకుళం జిల్లాపరిషత్ ఛైర్ పర్సన్ శ్రీమతి పిరియా విజయా సాయిరాజ్ గారు

వీరి ప్రయత్నాలు సపోర్టు ఎంతైనా మెచ్చుకోదగినవి . ఈ సమయంలో వీరి సహకారం సహాయం మనకెంతో కావాలి, ఎంతో ఉపయోగపడుతుంది. వారిని మన వాళ్ళు వచ్చిన తర్వాత కూడా సత్కరించడం మెచ్చుకోదగ్గ విషయం. అలాగే వీరితోపాటు గౌరవ రాజ్యసభ యం పి డా. కోవ లక్ష్మణ్ గారు తమ వంతు ప్రయత్నం చేశారు. వారిని కూడా హైదరాబాదులో శిష్టకరణ సమాజం తరుపున సత్కరించడం జరిగింది. మొత్తానికి మన వారి అన్ని ప్రయత్నాలు కలిసికట్టుగా చేసినందువల్ల ఓబీసీ రావడానికి ఎంతో దూరం లేదు అన్న సంకేతాలు వస్తున్నాయి. ఆఖరిగా స్టేట్ గవర్నమెంట్ నుంచి కూడా రికమండేషన్స్ వెళ్లాలని ఒక వార్త ప్రచారంలో ఉంది దీని గురించి కూడా నాయకులు ఒకసారి ఆలోచించగలరు.

మన సాహితీ కళా రంగంలో మన వారు మాతృభాషా దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారికి అభినందనలు. అంతేకాక ఎంతో ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మనవారికి రావడం మనందరికీ గర్వకారణం. అంతేకాక రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో కూడా పలువురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

ఈ నెలలో మనవారు సామాజిక బాధ్యతగా సుమారు 1500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఇది స్థానిక ప్రాంతాల్లో మన సేవా ధోరణి మరియు నాయకత్వాన్ని ప్రదర్శిస్తుంది.

పై విషయాల్లో మాకు వచ్చినంత సమాచారం వరకు మేము ప్రచురించడం జరిగింది. ఏమైనా ప్రచురించకపోతే పెద్ద మనస్సు తో మాకు పంపగలరు.

ఆఖరిగా ఒక విన్నపం. మనవాళ్లలో మీకు తెలిసిన వారు ఎవరైనా ఏమైనా సాధిస్తే లేక సేవ చేస్తే మాకు వివరాలు తెలుపగలరు. అది ప్రపంచవ్యాప్తంగా మనవారికి చేరేటట్టు లేఖ చేస్తుంది. కావలసిన ఫోన్ నెంబర్స్ ఈమెయిల్ అడ్రస్ ఈ లేఖ ఆఖరి పేజీలో ఉన్నాయి గమనించగలరు.

“సర్వ శిష్టకరణ జనబంధు సుఖినోభవంతు”

*- జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

*ప్రధాన సంపాదకులు*

# ముఖాముఖీ

## శిష్టకరణం సంఘాల బ్రహ్మ

***దేశమంతటా సంఘాలను సృష్టించి, సోదరభావాన్ని, ఐక్యతను, సమాజ వికాసం కోసం టూర్లు బేర్లల ద్వారా కర్తవ్యాలను నెరవేర్చడానికి ప్రయత్నించిన ఒక శిష్టకరణం గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోవచ్చు. ఆయన మూలాలు క్విట్ ఇండియా ఉద్యమం నుంచి 1953లో శిష్టకరణ సమాజసేవల ప్రారంభం వరకు ఉన్నాయి. లేఖ ఇపుడు మన బ్రహ్మ, కంఠిమహంతి రామచంద్రమూర్తి గారు, విశాఖపట్నంతో మాట్లాడుతోంది.***

***మీ చదువు, ఉద్యోగ సంగతులను మాతో పంచుకోండి.***

1954లో నా 18వ ఏట ఖరగ్ పూర్ లో ఆంగ్లో ఇండియన్ అధికారులు నడుపుతున్న ఇండియన్ రైల్వేలో చేరాను. మా బావగారు, మంత్రి నరసింగరావుగారు, జగ్గుమంతరి కామేశ్వరరావుగారు ఖరగ్ పూర్ లో రైల్వేలో పనిచేసేవారు. ఒక సంవత్సరం తరువాత, నేను 1955 లో మద్రాసు అన్నామలై విశ్వవిద్యాలయం నుండి పాత ఎస్ఎస్ఎల్సి పాసయ్యాను. వివిధ హోదాల్లో పనిచేశాను. 30 ఏళ్లుగా రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ లో ఐఎన్ టీయుసీ నేతగా ఉన్నాను.

***మీ రంగస్థల ప్రదర్శన ప్రతిభ గురించి విన్నాం. మరి అదేమిటి?***

1942లో క్విట్ ఇండియా ఉద్యమం సమయంలో 5 ఏళ్ల వయసులోనే నటించడం మొదలుపెట్టానని, ఆ అభిరుచి నన్ను ప్రముఖ రంగస్థల నటుడిని చేసింది. నేను భారతదేశం అంతటా 800 మరియు అంతకంటే ఎక్కువ రంగస్థల నాటకాలలో నటించాను మరియు ఒడిశా మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో సన్మానం పొందాను.

***మాకు అందిన సమాచారం మేరకు మీరు చాలా చోట్ల కమ్యూనిటీ సంఘాల స్థాపకులు. దయచేసి దానిపై కొంత కాంతిని వెదజల్లండి.***

చాలా చోట్ల శిష్టకరణం సంఘాలను ప్రారంభించడం నా అదృష్టం. 1953లో నా సోదరుడు, దివంగత కంఠిమహంతి రామచంద్ర పాఠక్ సహకారంతో విశాఖపట్నంలో శిష్టకరణం సంఘాన్ని ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించాను. నేను 1954లో పశ్చిమబెంగాల్ లోని అద్రా పట్టణంలో శిష్టకరణం సమాజ్ ను ప్రారంభించాను. తరువాత 1959లో ఎన్.జగన్నధరావు, ఎం.ఎస్.పట్నాయక్ (మన శిష్టకరణం సినీ కథానాయకుడు, హాస్యనటి శ్రీలక్ష్మి తండ్రి), ఎం.అప్పారావు పట్నాయక్ లతో కలిసి మద్రాసు శిష్టకరణం సంఘాన్ని స్థాపించాను. 1960లో ఎన్.కామేశ్వరరావు తదితరులతో కలిసి బెంగళూరు శిష్టకరణం సంఘాన్ని ప్రారంభించాను. ఆ తర్వాత 1961లో ఖుర్దా రోడ్డులో రైల్వే శిష్టకరణం సంఘాన్ని ప్రారంభించాను.

1965లో విజయవాడలో పి.ఎస్.పట్నాయక్, పి.సీతారామయ్య, బలివాడ రామారావు పట్నాయక్ (ప్రస్తుత బి.ఎస్.కె.పట్నాయక్ తండ్రి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు), డి.రామమోహనరావు, పి.అప్పలనర్సయ్య, ఎన్.సత్యనారాయణరావులతో కలిసి విజయవాడలో ఏపి రాష్ట్ర శిష్టకరణం సంఘాన్ని స్థాపించడంలో నేను కీలక పాత్ర పోషించాను. ఇది తరువాత మచిలీపట్నంలో రి.నెం. 63/1979తో రిజిస్టర్ చేయబడింది.

అల్లిపురం శిష్టకరణం కమ్యూనిటీ హాల్ నిర్మాణ కమిటీ కన్వీనర్ గా చురుగ్గా పాల్గొన్నాను. 1970లో మండల్ కమిషన్ కు మన కేసును వాదించడంలో ఇతర నాయకులతో పాటు నేను కూడా క్రియాశీలకంగా ఉన్నాను.

***మీ ప్రయాణంలో మరచిపోలేని సంఘటనలు ఏమైనా ఉన్నాయా?***



మన మాజీ భారత రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి రైల్వే యూనియన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నేను రైల్వేలో యూనియన్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యాను, ఈ కాలంలో, ఆయనతో కలిసి పనిచేసే భాగ్యం నాకు లభించింది. ఆ తర్వాత ఆయన భారత రాష్ట్రపతి అయ్యారు. అలాగే 1956లో యువనేతగా ఖరగ్ పూర్ సంఘం నన్ను సన్మానించడం ఎప్పటికీ మర్చిపోలేను.

| | |
|---|---|
| తండ్రి: | స్వర్గీయ కంఠిమహంతి సన్యాసయ్య |
| తల్లి: | స్వర్గీయ కంఠిమహంతి రాధాయమ్మ |
| భార్య: | దివంగత కంఠిమహంతి(పక్కి) సుమిత్రాదేవి |
| కుమార్తెలు: | శ్రీమతి మంత్రి జగదాంబ శ్రీమతి పక్కి సుచిత్ర |
| కుమారులు: | సన్యాసయ్య పట్నాయక్ (కేఎస్ పట్నాయక్) నాగాంజనేయ పట్నాయక్ (కె.ఎన్.పట్నాయక్) |
| స్వస్థలం: | పూడిమడక, అనకాపల్లి జిల్లా |

***మన సమాజానికి ఏదైనా సందేశం?***

యువతరం సమాజం కోసం పనిచేయాలి. నేను చేసినట్లుగా, మన శిష్టకరణం నాయకుల తప్పులను ఎత్తిచూపడానికి ఎప్పుడూ వెనుకాడవద్దు మరియు ఎల్లప్పుడూ మన సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయండి. ఒకరి సేవలను సమర్థవంతంగా అందించడానికి కుటుంబ సభ్యుల మద్దతు ఉండాలి. అమ్మానాన్నలు, జీవిత భాగస్వామి నుంచి కొడుకులు, కూతుళ్ల వరకు నా కుటుంబం మద్దతు మొత్తం నాకు లభించింది.

***దయచేసి 'లేఖ'పై మీ విలువైన వ్యాఖ్యలు***

శ్రీ సత్యమూర్తి గారు నడుపుతున్న మన కమ్యూనిటీ ప్రింట్ పత్రిక 'శిష్ట ప్రతిభ'లో వ్యాసాలు రాసేవాణ్ణి. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో 'శిష్టకరణం లేఖ' డిజిటలైజేషన్ ను సద్వినియోగం చేసుకుంది. నిస్వార్థంగా ప్రతి శిష్టకరణం తమ సామాజికవర్గ ప్రజల గొప్పతనాన్ని తెలుసుకుని ప్రజలను ఏకతాటిపైకి తెచ్చే మహత్తరమైన పని ఈ బృందం చేస్తోంది. లేఖ టీమ్ సభ్యులకు అభినందనలు.

***కళాత్మక రంగస్థల ప్రదర్శనలతో పాటు ఉద్యోగ, యూనియన్ కార్యకలాపాలతో పాటు శిష్టకరణం సమాజ వికాసాన్ని వ్యాప్తి చేయడంలో ఆల్ రౌండర్ ప్రశంసలకు అర్హుడు. లేఖ అతని ఆరోగ్యం కోసం ఆకాంక్షిస్తుంది మరియు మా సమాజానికి తన సహకారాన్ని కొనసాగించడానికి ఎదురు చూస్తుంది.***

*ముఖాముఖి - సదాశివుని లక్ష్మణ రావు*

*సంకలనం - మంత్రి నర్సింహారావు*

*జె.వి.చంద్రబాబు*

# బహిరంగ వేదిక

## శిష్టకరణ దార్శనికులు మరియు ఉపాధ్యాయుల సందేశాలు

*ఈ సెప్టెంబర్ లో 'లేఖ' విద్యారంగంలో ఉన్న మన శిష్టకరణం దార్శనికులు, ఉపాధ్యాయుల ఆలోచనలను పంచుకుంటోంది. ప్రపంచ ప్రఖ్యాత ఉపాధ్యాయుడు, భారత మాజీ రాష్ట్రపతి ప్రొఫెసర్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మా పాఠకులు ముఖ్యంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు వారి విద్యా నాణ్యత మరియు వ్యవస్థను అర్థం చేసుకోవడానికి మరియు మెరుగుపరచడానికి ప్రేరణ పొందాలని మేము కోరుకుంటున్నాము.*

*మా శిష్టకరణాలు ఉపాధ్యాయ వృత్తిలో బాగా ప్రసిద్ధి చెందారు. జాతీయ మరియు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు శ్రీమతి ఉమా గాంధీ మరియు శ్రీమతి బూరవెల్లి ఉమామహేశ్వరి మరియు మరెందరో సాధించిన విశేష విజయాలను, గుర్తింపును మనం ఇప్పుడు సగర్వంగా చూడవచ్చు. మన కమ్యూనిటీకి చెందిన డాక్టర్ జీఎస్ పట్నాయక్ సెయింట్ జేవియర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్. భావి భారతదేశానికి ప్రాతినిధ్యం వహించబోయే పిల్లలకు మెరుగైన భవిష్యత్తును సృష్టించడానికి, విద్యా వ్యవస్థలో సమగ్ర విధానం ద్వారా ఒక స్థానాన్ని ఏర్పరుచుకోవడం ద్వారా మెరుగైన నాణ్యమైన విద్యను తీసుకురావడానికి, అవసరమైన మార్గాలు మరియు విధానాలను అర్థం చేసుకోవడానికి శిష్టకరణాలు కలిసి పనిచేద్దామా?*

*- వందన ఆదివిష్ణు*

ఉపాధ్యాయ దినోత్సవం ఉత్తమంగా జరగాలని ఆశిస్తున్నాను

ఉపాధ్యాయులందరినీ వారి అత్యుత్తమంగా ఉండేలా ప్రేరేపించడం

తమ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు

శక్తి మరియు జ్ఞానంతో ఆశీర్వదించబడండి

మోడల్ & ఆదర్శ విద్యార్థి సంఘం

అభివృద్ధి కోసం!

మన దేశం యొక్క భవిష్యత్తు & బలం.

***- రాజ్ కుమారి పాత్రో***

***వ్యవస్థాపకురాలు మరియు మేనేజింగ్ డైరెక్టర్***

***తిలక్ భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్,రాయపూర్***



శ్రీమతి రాజ్‌కుమారి పాత్రో విద్యావేత్త మరియు ఆధునిక విద్యా సంస్కరణలకు మద్దతుదారు. తన సంస్థను శ్రేష్ఠతతో స్థాపించారు. నాణ్యమైన విద్యను ఆశించే ప్రతి ఒక్కరికీ స్థానం మరియు అనేక అర్హత లేని విద్యార్థులు మరియు మహిళా సాధికారత కోసం ఒక వేదిక. విద్యావేత్తలకు మరియు విద్యా రంగంలో మార్గదర్శకులకు మూలంగా మారగల సంస్థ. "సమయం వచ్చిన ఆలోచన అంత శక్తివంతమైనది ఏదీ లేదు." అని ఆమె నమ్మకం. సమాజం యొక్క మారుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సన్నద్ధం చేయడంలో మరియు ఉపాధ్యాయుల వృత్తిపరమైన సామర్థ్యాన్ని అన్వేషించడంలో ఆమె ఎనలేని కృషి చేసారు. ఆమె నాయకత్వం వహిస్తున్న సంస్థలలో సంతోషకరమైన మరియు ఉత్తేజకరమైన వాతావరణాన్ని పెంపొందించడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. అనేక పోరాటాల తర్వాత, ఆమె విద్యార్థులు (మురికివాడలు మరియు గ్రామాల నుండి కూడా) వారి విజయవంతమైన కెరీర్‌లుగా మారుతున్న సంతోషకరమైన కథలను సృష్టించవచ్చు. గృహనిర్మాతల నుండి మంచి నమ్మకంతో వృత్తిపరమైన ఉపాధ్యాయులుగా పూర్తి పరివర్తనను చూసిన అనేక మంది ఉపాధ్యాయులు ఉన్నారు మరియు సంస్థ నుండి జీవనోపాధి పొందుతున్న వారు చాలా మంది ఉన్నారు. అలాగే ఆమె విలువ ఆధారిత మరియు సాంకేతికత ఆధారిత విద్యను రూపొందించడంలో దార్శనికురాలు. ఆమె చాలా మంది మహిళలను ప్రేరేపించారు, కేవలం తమ కోసం జీవించడం కంటే వారి జీవితాలతో ఏదైనా చేయాలనే కోరికతో.

ఆమె పాఠశాల్లో విజయవంతంగా ప్రారంభించబడిన ఆమె కొన్ని కార్యక్రమాలు:-

* డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ప్రవేశపెట్టడం ద్వారా విలువ ఆధారిత సాంకేతికత మరియు రాయ్‌పూర్‌లో డిజిటల్‌గా అమర్చబడిన మొదటి పాఠశాలగా ప్రకటించబడింది.

* 250 మంది విద్యార్థులు కోటి విష్ణు సహస్రనామ పఠనం గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సృష్టించడం చాలా కష్టమైన పని.

* ప్రారంభకులకు విద్యారంభ సంస్కార్.

* అంతర్జాతీయ యోగాపై, ఆమె సామాజిక-భావోద్వేగ అభ్యాసం (SEL) మరియు సానుకూల విద్యార్థుల ఫలితాలను ప్రోత్సహించడానికి సమర్థవంతమైన మార్గంగా పాఠశాల ఆధారిత యోగా కార్యక్రమాలపై ఆలోచనలు మరియు ప్రణాళికలను నడిపించింది.

ఆమె ప్రయాణం విద్యారంగంలో చాలా మందికి స్ఫూర్తినిస్తుంది, విద్యార్థులకు సేవ చేయడానికి, మెరుగైన పౌరులను తయారు చేయడానికి మరియు సామాజిక వివక్షను తొలగిస్తూ ఆర్థిక సమతుల్యతను సృష్టించడానికి లోతైన అభిరుచి మరియు అంకితభావంతో ముందుకు సాగడానికి. మన సమాజానికి ఇలాంటి అద్భుతమైన, భగవంతుడు పంపిన గురువులు ఇంకా ఎందరో లభిస్తే, భారతదేశం ప్రగతిశీల మరియు ముందుకు ఆలోచించే దేశంగా మారడం ఖాయం.

**"ఉపాధ్యాయులు దేశంలో అత్యుత్తమ మనస్సుగలవారుగా ఉండాలి."**



ఉపాధ్యాయులు మానవులలో దైవిక ఆత్మల వంటివారు, వారు వ్యాకోచించు మనస్సులను విద్యావంతులైన వ్యక్తిగా మార్చి మన దేశానికి ఆదర్శవంతమైన పౌరులుగా దిద్దుతారు. వారు నిస్వార్థంగా తమ సమయాన్ని మరియు శక్తిని యువత వ్యక్తిత్వంలోని 3 దశలను స్పృశించే విలువలను పెంపొందించడం ద్వారా సంపూర్ణంగా వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి వెచ్చిస్తారు. అవి - విజ్ఞానము, అభిజ్ఞానము మరియు నైపుణ్యము (ప్రభావవంతమైన). మరో మాటలో చెప్పాలంటే 'శిరస్సు', 'హృదయము' మరియు 'హస్తములు'.'తల', 'గుండె' మరియు 'చేతులు'.

21వ శతాబ్దంలో బోధనా ప్రవీణతలు మారాయి. ఇప్పుడు ప్రతి ఉపాధ్యాయుడు 4 “సి”ల ద్వారా విద్యాబోధన చేయడానికి కొత్త నైపుణ్యాలను సంపాదించాలి - 'కమ్యూనికేషన్' (సంవాదము), 'కొలాబరేషన్' (సహకారం), 'క్రియేటివిటీ' (సృజనాత్మకత), 'క్రిటికల్ థింకింగ్' (విశ్లేషణాత్మక ఆలోచనాసరళి) మరియు ' ప్రాబ్లెమ్ సాల్వింగ్' (సమస్య పరిష్కార నైపుణ్యం). 'Earn'కి 'L' జోడించండి: మీ అభ్యాస సామర్థ్యం మీ సంపాదన సామర్థ్యాన్ని నిర్ణయిస్తుంది.

అందువలన, యువతలో జ్ఞానాన్ని పెంపొందించే శక్తి ఉపాధ్యాయులకు ఉంది. వారు అన్ని ఇతర వృత్తులను సృష్టిస్తారు, వారు మటుకు నిరాడంబరంగా మరియు వినయంగా ఉంటారు.

ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శిరస్సు వంచి నమస్కరిద్దాం.

***బి.రమేష్ పట్నాయక్, అంతర్జాతీయ శిక్షకుడు***

***APR ట్రైనర్స్ గిల్డ్; బ్యాంకాక్, భారతదేశం***

విద్యావేత్తల బుర్రలు..

అద్భుతమైన పట్టుదలతో కూడిన బోధనా విధానంతో....

దీర్ఘకాలిక పోరాటాలను ముగించడానికి మార్గదర్శకులు

వెచ్చని మార్గం మరియు వారి ఉత్తేజపరిచే ఉపన్యాసాలు ................

ఓ! కొన్నిసార్లు సహజమైన మరియు కొన్నిసార్లు ఆవిష్కరణ..

ఎప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉండే వారి మాటలతో..................

లేత హృదయాలు, సాధారణమైన వాటిని నిర్మించడానికి ఆశావాదం

మరియు అసాధారణమైనవిగా మారడానికి వాటిని పదును పెట్టండి........

నాయకత్వ నాణ్యత మరియు ఆత్మీయ నిజాయితీతో

వారు నేర్పుగా పుట్టారు

వారి బోధనల కోసం !!!

మేము వారికి కృతజ్ఞులం !!!

వారి బోధనలకు ధన్యవాదాలు !!!

ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

***- జగదీశ్వరి పట్నాయక్, రాయ్‌పూర్ (సీజీ)***

"మనకు తెలుసు అని అనుకున్నప్పుడు, మనం నేర్చుకోవడం మానేస్తాము."

# ఆలంబన క్షేత్రం

## రూ. 50, 000/- తో దాతృత్వం చాటిన శ్రీ అనిల్



ఎ.పి. శిష్టకరణ సంఘం రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు యువకులు లయన్ శ్రీ డొంకాడ అనిల్ కుమార్ గారు అతి చిన్న వయసులోనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, అందులో భాగంగా లయన్స్ క్లబ్ కు 25000 ఒక్కొక్క చెక్కు చొప్పున రెండు చెక్కులు నిత్య అన్నదాన కార్యక్రమం నకు 25000, ఇతర సేవా కార్యక్రమాలు కోసం 25000 మొత్తం గా ఏభై వేలు విరాళం గా ఎంతో గొప్ప ఔదార్యం తో ఇవ్వడం చాలా సేవా తత్పరత తో కూడిన పని. వీరికి లేఖ అభినందనలు.

## కరణం శిష్టకరణం ఐక్యవేదిక అన్నదానం

కరణం శిష్టకరణం ఐక్యవేదిక మొదటి కార్యక్రమంలో భాగంగా ఆర్మగం పిళ్ళై గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైన శ్రీమతి సునీత శ్రీ వి.రమేష్ దంపతులు ముందుగా అవిలాల పిళ్ళారేశ్వర స్వామి ఆలయం నందు పొంగలి, ఊరగాయ, మినరల్ వాటర్ తయారు చేసి పిళ్ళారేశ్వర స్వామి వారికి పూజ చేసి మరియు గణేష్ మండపము వద్ద ప్రసాదం వితరణ చేసి రుయా హాస్పిటల్ గేటు ముందర 300 మందికి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అవిలాల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆడారి ఆనంద్ సొంత నిధులతో పెన్షన్లు అందజేసిన బెహరా

91, 92 వార్డులలో అర్హత ఉండి సాంకేతిక ఇబ్బందుల వలన ప్రభుత్వం ద్వారా పెన్షన్లు రానివారికి జగనన్న సురక్ష కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ కి విన్నవించగా ఆనంద్ కుమార్ సొంత నిధులతో 14 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 2750/-రూపాయలు చొప్పున బెహరా భాస్కర రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.



## రాష్ట్రబిసి కమిషన్ మెంబర్ సెక్రటరీ కు వివరణ




విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబిసి కమిషన్ మెంబర్ సెక్రటరీ శ్రీమతి మాధవీలత ని కలిసి శిష్టకరణాల వెనుకబాటుతనాన్ని, స్థితిగతులను వివరించిన మన శిష్టకరణనేతలు. శ్రీమతి మాధవీలత మేడమ్ 13-9-2023 నాడు ఢిల్లీలో యన్ సి బి సి వారి మీటింగుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం తరపున హాజరగుచున్నందుకు ఆమెకు మన శిష్టకరణాల వెనుకబాటుతనాన్నిగురించి మరోసారి వివరించడం జరిగినది శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, , ప్రథమ ఉపాధ్యక్షులు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ మరియు ఆలిండియా శిష్టకరణసంఘం ట్రెజరరు శ్రీ గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్ . వీరికి అభినందనలు

## డ్రైవర్ రాజు కు సహాయం



మదర్ తెరిసా వర్ధంతి రోజున ఐక్యరాజ్యసమితి "ఇంటర్నేషనల్ డే ఆఫ్ చారిటీ" (అంతర్జాతీయ దాతృత్వ దినోత్సవం) గా ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ లో, మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆర్గనైజేషన్, మదర్ తెరిసా పటానికి నివాళులర్పించింది, మరియు భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి అనగా "ఉపాధ్యాయ దినోత్సవం" వేడుకలు కూడా జరపడం జరిగింది. ఈ సందర్భంగా గంట్యాడ మండలం, నరవ గ్రామంలో ఉంటున్న రాజు అనే అంబులెన్స్ డ్రైవర్ కు, గతనెల డ్యూటీలో ఉండగా అంబులెన్స్ లో ఉన్న సిలిండర్ పేలి, ఎడమ కన్ను పూర్తిగా పోవడంతో, ఉపాధి కోల్పోయి, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు మా సేవా సంఘం దృష్టికి తీసుకురాగా, సేవా సంఘం లో ఉన్న సభ్యులు, మరియు కొంతమంది ఇతర సభ్యులు కలిపి తలచేయివేసి 10, 616/- కలెక్ట్ చేసి, ఈరోజు అతనికి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ త్యాడ వేణుగోపాలం చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహణ అంతా సేవా సంఘం అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగింది.

## చిన్నారులు కు సామాగ్రి పంపిణి



అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లో గల వరాహపురం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా నిరుపేద చిన్నారులకు కొత్త దుస్తులు, ఆడపిల్లలకు అలంకరణ జ్యూవెలరీ, పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మట్టితో విద్యార్థులు తో స్వయంగా దగ్గరుండి చేయించిన మట్టి వినాయకుడు విగ్రహాలను, మరియు పెన్సిల్స్, శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కీర్తిపట్నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్, అబ్బాయి గారు, వారి శ్రీమతి రమణమ్మ గారు సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. పిల్లలకు కాలుష్యరహితమైన రంగు రంగుల కలర్ విగ్రహాలు తో పూజించకూడదు అని మట్టి వినాయకుడు విగ్రహాలతో మాత్రమే పూజచేసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు తో పాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## డా.అరికతోట కనకరాజు గారి విరాళాలు



డా.అరికతోట కనకరాజు మరియు శ్రీమతి ఉమ, రిటైర్డ్ ప్రొఫెసర్, వ్యవసాయ కళాశాల, నైరా వారు సత్యసాయి పెద్దమందిరం, శ్రీకాకుళం నుండి వినాయక చవితికి ఖర్చుతో పాటు సాయి 100 గంటల అఖండ భజన ఏర్పాట్లు చేసేందుకు రూ. 5000 విరాళం అందించారు. ఈ మొత్తం ముఖ్యంగా 18 సెప్టెంబర్ 2023న జరిగే వినాయక ప్రతిమ మరియు పూజా సామాగ్రి కొనుగోలు కోసం ఉపయోగించబడుతుంది.

2) వారి మనవడు ఎ.వి. శౌర్యతేజ్ జన్మదినం సందర్భముగా డాక్టర్ కనకరాజు మరియు రిటైర్డ్ ప్రొఫెసర్ ఉమ, నైరా 7 రోడ్‌జంక్షన్‌లో 250 మంది పేదలకు, శ్రీకాకుళం శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం, పి.ఎన్. కాలనీ, శ్రీకాకుళం మరియు శ్రీ సత్య సాయి సేవాసమితి, పెద్దమందిరం, శ్రీకాకుళం వారు తయారు చేసిన అన్నసంతర్పణ అందించారు. శ్రీకాకుళం సాయి పెద్దమందిరం కన్వీనర్ మురళీకృష్ణ, శ్రీకాకుళం రెడ్‌క్రాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహనరావు పేదలకు అన్నప్రసాదాన్ని అందించారు.

# ఆలంబన క్షేత్రం

## శ్రీ పివిటి పట్నాయక్ మరియు కుటుంబ సభ్యులచే అన్నదానం



ఆగస్టు 31 న ఛత్తీస్గఢ్ బిలాస్ పూర్ లో కన్నుమూసిన శ్రీ పక్కి గిరీష్ చంద్ర పట్నాయక్ (ఎస్.కె.ఏ, ఖరగ్ పూర్ మాజీ అధ్యక్షులు శ్రీ పక్కి వెంకటేశ్వర్లు గారి కుమారుడు) గారి సపిండీకరణ శ్రాద్ధం (11 మరియు 12 వ రోజు విధులు) సందర్భంగా ఆయన కుమారుడు శ్రీ పి.వి.టి.రమేష్ మరియు కుటుంబ సభ్యులు సుమారు 100 మందికి ఆహారాన్ని అందించారు.

ఈ కుటుంబంలోని ఇతర సభ్యులు కోడలు శ్రీమతి కృష్ణవేణి; కుమార్తె శ్రీమతి డి.అనురాధ, అల్లుడు శ్రీ డి.కె.ఎస్.మహంతి మరియు మనుమలు డి.శ్వేత, డి.శిల్ప & రోహన్ పట్నాయక్.

*- డి.అనురాధ, ఐస్కా ఈసీ మెంబర్, ఖరగ్ పూర్*




## కమ్యూనిటీ భవనం కొరకు రూ.లక్ష విరాళము అందిస్తాం - డా. గణేశ్వర్ రావు

సాలూరు లో శిష్టకరణం కమ్యూనిటీ భవనము కు రూ .లక్ష విరాళం అందచేస్తానని ప్రాణదాత చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ డా. వాడాడ గణేశ్వర్రావు తెలిపారు. ఈ సందర్భముగా సాలూరు శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ ఏకదంతేశ్వరరావు, కార్యదర్శి శ్రీ లావుడీ శివాజీ పట్నాయక్, శ్రీ వెంకటేశ్వరావు, శ్రీ డివిజి ప్రసాద్ చేతుల మీదుగా న ఘనముగా సత్కరించారు.



**Free Medicines by courier for 100 days**

**SOLEN PHARMACEUTICALS**

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor’s approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

**CONTACT: 8074800939**

## శ్రీ డొంకాడ అనిల్ నేతృత్వం లో రక్తదానం





విశాఖ:విశాఖపట్నం రామనగర్ లోలయన్స్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం రక్త నిధి కేంద్రంలో సెప్టెంబర్ 17 గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ73వ జన్మదినం పురష్కరించుకొనినమో వికాస్ ఉత్సవ్సందర్భంగా, 'సేవా పఖ్వారా'(పక్షం రోజుల సేవ) కార్యక్రమాల్లోభాగంగా గౌరవ రాజ్యసభసభ్యులు జివిఎల్ నరశింహరావు పిలుపు మేరకు పీ.ఎమ్.పి.హెల్ఫ్ఆల్ అసోసియేషన్.*పోతినమల్లయ్య పాలెంఅధ్యక్షులు లయన్ డొంకాడ అనీల్ కుమార్ ఆద్వర్యంలో, మండవకురిటి లక్ష్మీఏలూరిసంతోష్ కుమార్ ల, సహకారంతో రక్తదాన కార్యక్రమాన్ని నర్వహించారు.

## ఆన్లైన్లో హోమియోపతి బోధిస్తున్న డాక్టర్ బి.మాధురి

డాక్టర్ బి.మాధురి మెటీరియా మెడికా (హోమియోపతి)ను ఆన్ లైన్ లో (పెయిడ్ కోర్సు) బోధిస్తారు. కేవలం 6 నెలల్లో 1000 మందికి పైగా హోమియోపతి వైద్యులు ఇందులో చేరారు. 2023 సెప్టెంబర్ 26న డెహ్రాడూన్ లో తన డిజిటల్ మెంటార్ రాహుల్ భట్నాగర్ ఆమె ఇంటర్వ్యూ తీసుకున్నారు.




ఆసక్తిగల అభ్యర్థులు చంద్ర హోమియో కేర్ లో ఆన్ లైన్ క్లాసుల్లో చేరవచ్చు.

ఆమె ఇంటర్వ్యూ వెబ్ సైట్ సందర్శించండి : https://www.instagram.com/reel/CxnqPwLPEKz/?igshid=M2MyMzgzODVlNw==

బి.మాధురిని సంప్రదించండి : +91 90008 82233

# సౌభ్రాతృత్వ పుట —ఏ.ఐ.ఎస్.కే.ఏ.

## ఏఐఎస్కే ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆశాకిరణమైన ఓబీసీ గర్జన

ఆత్మీయ సమ్మేళన్ లో భాగంగా ఓబీసీ గర్జన 2023, సెప్టెంబర్ 24న హైదరాబాద్ లోని బిర్లా సైన్స్ మ్యూజియంలోని భాస్కర ఆడిటోరియంలో జరిగింది. అఖిల భారత శిష్టకరణం అసోసియేషన్ (ఏ.ఐ.ఎస్.కే.ఏ.) సోదర సంస్థ అయిన శిష్టకరణ సేవా సంఘం (ఎస్.ఎస్.ఎస్), శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్ (ఎస్.డబ్ల్యు.ఏ.) సమన్వయంతో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని శిష్టకరణాలకు ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఓబీసీల్లో శిష్టకరణా లను చేర్చాలన్న ప్రతిపాదన తెరపైకి రావడంతో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ కు ఏ.ఐ.ఎస్.కే.ఏ. ఇచ్చిన ఆహ్వానాన్ని సభకు అధ్యక్షత వహించేందుకు డాక్టర్ లక్ష్మణ్ గారు అంగీకరించారు. వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తూ చిరంజీవి పక్కి కమలిక శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో సభ ప్రారంభమైంది. పదో తరగతిలో 10కి 10 మార్కులు సాధించినందుకు ముఖ్య అతిథి ఆమెను అభినందించారు.

ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ గారు మాట్లాడుతూ ఓబీసీ లో శిష్టకరణాల చేరిక ప్రక్రియ దాదాపు సానుకూలంగా పూర్తయిందని సభకు తెలియజేశారు. అయితే, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కొంత సమాచారం లేకపోవడంతో ఈ విషయం పెండింగ్ లో ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. నిజానికి డాక్టర్ లక్ష్మణ్ గారు, పార్లమెంటు సభ్యులు శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు గారు పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఈ విషయం నరేంద్ర మోడి గారి, అమిత్ షా గారి దృష్టికి వెళ్లింది. ఓబీసీ సాధన మోడి హయాంలోనే సాధ్యమని, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సత్వరం సంప్రదింపులు జరపాలని శిష్టకరణం సంఘాలు, ఆ పార్టీ నేతల వద్ద ఇప్పుడు ఈ విషయం ఉంది. ఎస్సీ, ఎస్టీ కమిషన్లతో సమానంగా జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (ఎన్.సి.బి.సి.) కి రాజ్యాంగ హోదా కల్పించింది బీజేపీ ప్రభుత్వమే. దీంతో ఎన్.సి.బి.సి. ఇప్పుడు ఓబీసీ ప్రయోజనాల అమలు కోసం ప్రభుత్వ సంస్థలపై ఒత్తిడి తీసుకురాగలిగింది. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని ఆయన శిష్టకరణాలను కోరారు.

ఐఐటీలు, ఎన్ ఐటీలు, మెడికల్ కాలేజీలు, ప్రాథమిక పాఠశాలలు, నవోదయ పాఠశాలల్లో ప్రవేశాలతో పాటు కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు పొందడంలో ఓబీసీల ప్రయోజనాలను డాక్టర్ లక్ష్మణ్ వివరించారు. కరణం సామాజికవర్గాన్ని రాష్ట్ర బీసీ జాబితాలో చేర్చాలని శ్రీ నిరంజన్ బాబు, శ్రీ ఏడుకొండలు సమర్పించిన విజ్ఞప్తులపై ఆయన తన ప్రసంగంలో స్పందిస్తూ, ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమని పేర్కొన్నారు. కానీ తన మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

బీసీల సమస్యను వివరిస్తూ డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత తెలంగాణలోని వెనుకబడిన తరగతుల జాబితా నుంచి 26 కులాలను తొలగించారని, ఈ 26 వెనుకబడిన తరగతుల మూలాలు ఆంధ్రప్రదేశ్ లోని ఉత్తర జిల్లాల్లో ఉన్నాయనే కారణంతోనే. ఈ 26 కులాల వెనుకబడిన తరగతులు ఆంధ్రప్రదేశ్ బిసి జాబితాలో కొనసాగుతున్నాయి, కాని తెలంగాణలో వారి పిల్లలు హోదాను కోల్పోతున్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు విభజన పేరుతో వెనుకబడిన వర్గాల హక్కులను ఎలా కాలరాస్తారో అసెంబ్లీలో లేవనెత్తానని డాక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. శ్రీ డబ్బీరు కృష్ణారావు గారి జోక్యంతో తెలంగాణలో బిసిగా కొనసాగడం శిష్టకరణాల అదృష్టం.



ఈ సందర్భంగా AISKA అధ్యక్షుడు శ్రీ డబ్బీరు కృష్ణారావు శిష్టకరణం మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో ఓబీసీ సాధనలో 12 ఏళ్ల ప్రస్థానాన్ని వివరించారు. డాక్టర్ లక్ష్మణ్ గారు, శ్రీ జి.వి.ఎల్.నరసింహారావు గారు శ్రీ తల్లోజు ఆచారి గారు మరియు ఇతర నాయకుల నుండి మాకు బలమైన మద్దతు లభించడం వల్ల మాకు బలమైన సానుకూల సంకేతాలు అందుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ కు చెందిన నాయకులు కూడా ఓబీసీ వైపు చురుగ్గా అడుగులు వేస్తున్నారని, ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల నేతలు కృషి కొనసాగిస్తే ఓబీసీని సాధించడం ఎంతో దూరంలో లేదని కృష్ణారావు సభకు తెలియజేశారు.

ఉద్యోగాల నుంచి అకడమిక్ సీట్ల వరకు ఓబీసీ ప్రయోజనాలు, వయోపరిమితి సడలింపులు, పోటీ పరీక్షల్లో కటాఫ్ మార్కుల తగ్గింపు, సివిల్స్ రాసే ప్రయత్నాల సంఖ్య పెరగడం తదితర అంశాలను కృష్ణారావు వివరించారు. సివిల్స్ లో ఓబీసీ లేదనే కారణంతో 11 స్థానాలు కోల్పోయినా 2-3 మంది అభ్యర్థులు అత్యంత ప్రతిష్ఠాత్మక పోస్టులకు ఎంపికయ్యారన్నారు. ఈ ఓబీసీ మన కోసం కాకపోవచ్చు, మన పిల్లలు, తర్వాతి తరానికి కావచ్చు అన్నారు.


సభను ఉద్దేశించి ప్రసంగించడానికి నిర్వాహకులు కొంతమంది సభ్యులను వేదికపైకి ఆహ్వానించారు. వీరిలో డాక్టర్ చౌదరి ప్రసాద్, శ్రీ డబ్బీరు ప్రభాకర్ పట్నాయక్, శ్రీ ఏలూరి నగేష్ కుమార్, శ్రీమతి వందన ఆదివిష్ణు, శ్రీ నాగుమంత్రి మహేష్, శ్రీ డబ్బీరు వెంకటరావు, శ్రీ గౌరీ శంకర్, శ్రీ దశమంత్రి నరేష్ కుమార్ పట్నాయక్, శ్రీ మంత్రి నరసింహారావు, శ్రీ అనంత ప్రసాద్, శ్రీమతి లక్ష్మీ చౌదరి, డబ్బీరు వెంకట రమణమూర్తి శ్రీ బెహరా నాగభూషణం శ్రీ డబ్బీరు వెంకట్రావు ఉన్నారు.

ఈ మొత్తం కార్యక్రమాన్ని లేఖ బృందం సభ్యులు శ్రీ డబ్బీరు సురేష్, శ్రీ శేఖరమంత్రి నరహరి నాథ్, శ్రీ రవి కరకవలస ప్రత్యక్ష ప్రసారం చేశారు. శ్రీ నరహరి ఈ-మెయిల్ మరియు ఇతర లింక్ వివరాలను వివరించారు. శ్రీ జె.వి.చంద్రబాబు లేఖకు వార్త సమాచారాలను పంపమని సభికులను అభ్యర్థించారు.

బిజెపి కార్యాలయంలో సాయంత్రం జరిగిన సోండి కమ్యూనిటీ వెల్ఫేర్ మీటింగ్ లో పాల్గొనాలని డాక్టర్ లక్ష్మణ్ శ్రీ ప్రభాకర్ పట్నాయక్ ద్వారా శిష్టకరణం సభ్యులకు ఆహ్వానం పంపారు. ఆ సమావేశంలో, భారతదేశంలోని ఈశాన్య ప్రాంత పర్యాటక, సాంస్కృతిక మరియు అభివృద్ధి శాఖ మంత్రి గారైన శ్రీ కిషన్ రెడ్డి కూడా సోండి మరియు శిష్టకరణం కమ్యూనిటీలు రెండూ ఒబిసి పొందడానికి చివరి దశలో ఉన్నాయని నొక్కిచెప్పారు మరియు చివరి వరకు తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్ లక్ష్మణ్ గారు కూడా రెండు వర్గాలకు ఇదే హామీ ఇచ్చారు. శ్రీ కృష్ణారావు గారు సోండి సభ్యులను ఉద్దేశించి వారి అభ్యర్థన మేరకు ప్రసంగించారు.

*- మంత్రి నరసింహారావు*

# సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ



## కరణం నియోగి బ్రాహ్మణ సదస్సు

యాదగిరి గుట్ట లో రెడ్డి ఫంక్షన్ హాల్ లో 60 పైగా రూమ్స్ బుక్ చేసి వైభవంగా తెలంగాణ కరణం నియోగి బ్రాహ్మణ సదస్సు సభ శ్రీ బండారు రాంప్రసాద్ అధ్యక్షతన జరిగింది.



ఈ సభ కి శిష్టకరణ కులస్థులు కూడా హాజరు అయినారు. వారు సర్వ శ్రీ సదాశివుని శ్రీనివాస్ పట్నాయక్ (ఎస్. ఎస్ .పట్నాయక్), బాసంగి సురేష్, ఉరిటీ శివాజీ పట్నాయక్, కొండవలస టి. శ్రీనివాస్, కరణం శ్రీనివాస్, బి.హెచ్.ఇ ఎల్ పాల్గొన్నారు.

## డా. లక్ష్మణ్ కు విజ్ఞప్తి

అఖిల భారత శిష్టకరణం సంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు కృష్ణారావు శిష్టికరణం పిలుపు మేరకు OBC మోర్చా అధ్యక్షులు డా. లక్ష్మణ్ (MP ) గారిని కలిసి మన సామాజిక వర్గం OBC జాబితా లో చేరే అవకాశం పై త్వరలో జరిగే పార్లమెంట్ సమావేశాలలో సానుకూలంగా తన వాణి వినిపించగలరని ఆశాభావం వ్యక్త పరుస్తూ విజ్ఞప్తి చేయడమైనది. తదుపరి సమాజ నాయకులతో కలసి జ్ఞాపిక, దుస్సాలువ తో గౌరవంగా సత్కరించడ మైనది. తదుపరి MP గారు స్పందిస్తూ శిష్ట కరణం సామాజిక వర్గం OBC జాబితా లో కలుపుటకు సర్వం సిద్ధం అయింది అని, ఈ విషయం త్వరలో ఒక వేదిక పై వివరం గా తెలియచేయ గలనని వివరించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో AISKA & SWA, హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు శ్రీ డబ్బీరు వి. రమణమూర్తి, శ్రీ డబ్బీరు ప్రభాకర్ పట్నాయక్, శ్రీ కే. వెంకటేశ్వరావు, శ్రీ డబ్బీరు పార్థసారథి, శ్రీ మంత్రి నర్సింహారావు, శ్రీ ప్రకాష్ రావు గారు, శ్రీ డి. నరేష్ పట్నాయక్, శ్రీ బి.వి.ఎస్ ప్రకాష్ తో పాటు చాలామంది పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## త్వరలోనే శుభవార్త వింటారు - కార్పొరేషన్ చైర్‌పర్సన్

న్యూఢిల్లీ లో న్యూ మహారాష్ట్ర సదన్‌లో జరిగిన వెనుకబడిన తరగతుల జాతీయ

కమిషన్ (ఎన్‌సీబీసీ) పబ్లిక్ హియరింగ్‌కి, ఏపీ రాష్ట్ర శిష్టకరణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కంటిమహంతి అనూషా శశిధర్ పట్నాయక్ బృందం వాజరయ్యారు. శిష్టకరణాలకు కేంద్ర స్థాయిలో ఓబీసీ హోదా లేకపోవడం వల్ల శిష్టకరణ సంఘం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి శిష్టకరణం కార్పొరేషన్ ద్వారా సమర్పించిన గణాంక నివేదికను పరిగణలోకి తీసుకుని న్యాయం చేయవలసిందిగా అభ్యర్థించారు. బీజేపీ నుంచి జీవీఎల్ నర్సింహారావు, వైకాపా నుంచి బెల్లాన చంద్రశేఖర్, టీడీపీ నుంచి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, మూడు పార్టీలకు చెందిన ఎంపీలు ఈ సమావేశానికి హాజరై శిష్టకరణాలు, తూర్పు కాపులు, కళింగ వైశ్యులు, సోండీలు ఈ ఐదు సంఘాలకు మద్దతు తెలియజేశారు.

శిష్టకరణ స్థితిగతులు తెలుసుకుని, ఉన్న సమస్యలు అర్థం చేసుకుని ఎంపీలు కలిసి సమావేశానికి హాజరైనందుకు ఈ సందర్భంగా అనుషా పట్నాయక్ ఎంపీలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో శిష్టకరణాలు ఓబీసీపొందుతారని, శిష్టకరణాలను సెంట్రల్ ఓబీసీ జాబితాలో చేరడానికి మా కమ్యూనిటీకి ప్రాతినిధ్యం వహించడానికి, అవకాశం కల్పించినందుకు ఎన్‌సీబీసీ చైర్మన్ అహిర్‌జి, ఇతర సభ్యుల బృందానికి అనూషా బృందం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్‌సీబీసీ సిఫార్సును స్వీకరించిన తర్వాత ఆయాకులాలను ఓబీసీల కేంద్ర జాబితాలో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం సిఫార్సులను అనుకూలంగా పరిశీలిస్తుందని, ఓబీసీల సెంట్రల్ లిస్ట్‌లో చేర్చేందుకు అవసరమైనచర్యలు తీసుకుంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్వశ్రీ ఎన్ఎన్‌కే

### శ్రీ జి.వి.ఎల్ కు నాయకుల కృతజ్ఞతలు



మన శిష్టకరణ కులాన్ని ఒ.బి.సి. లో చేర్చటానికి ఎంతో కృషి చేస్తూ మనలను ముందుకు నడిపిస్తూ త్రికరణ శుద్ధిగా ప్రయత్నాలు ముమ్మరం చేసి యన్.సి.బి.సి. చైర్మన్ గౌరవనీయులు పెద్దలు శ్రీ హన్సరాజ్ గంగారాం అహిర్ గారిని రిక్వెస్ట్ చేసి తొందరలో పబ్లిక్ హియరింగ్ ను తే13-09-2023 వతేదీన ఢిల్లీ లో ఏర్పాటు చేయించి, శిష్టకరణం, శొండి, కళింగ వైశ్య, తూర్పు కాపు, అరవ కులాలకు ఇచ్చిన హామీ ప్రకారం వారికి న్యాయం చేయుటకు పెద్దలు గౌరవనీయులు శ్రీ జి. వి. యల్. నరసింహా రావు గారు అకుంఠిత దీక్ష తో పట్టుదలతో చేస్తున్న ప్రయత్నాలు ఎంతో సంతోషదాయకం. వారిని విశాఖ జిల్లా హెడ్క్వార్టర్స్ లో కేంప్ ఆఫీసులో కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన సర్వశ్రీ శ్రీ కె. వెంకటేశ్వర బెనర్జీ, ఆరికతోట చంద్రమౌళి, డొంకాడ అనిల్ కుమార్, బగ్గాం శ్రీనివాసరావు, శ్రీమతి మండవకురిటి లక్ష్మి.

### రాష్ట్ర ప్రభుత్వ మద్దతుకై అభ్యర్థన



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కూడినటువంటి ఓబిసి అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం యొక్క పూర్తి మద్దతుని కోరుతూ శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఎన్ కే మహంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి, ఉపాధ్యక్షులు బగ్గాం శ్రీనివాసరావు, ముగ్గరు మంత్రులను కలిసి ఢిల్లీలో ఎన్సిబీసీ పబ్లిక్ హియరింగ్ లో చర్చించినటువంటి అంశాలను మంత్రులతో కూలంకషంగా చర్చించారు. విజయవాడలో శిష్టకరణాలతో పాటుగా తూర్పు కాప, కళింగ కోమటి, శొండి, అరవ కులాలను కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చడానికి గాను ఆయా కులాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం కోరుతూ విద్యాశాఖ మంత్రిబొత్స సత్యనారాయణ, రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు, వెనుకబడిన తరగతుల శాఖామాత్యులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ లను మర్యాదపూర్వకంగా కలిసి తేదీ 13.09.2023 న ఢిల్లీలో జరిగిన ఎన్.సి.బి.సి పబ్లిక్ హియరింగ్ విషయాలను గురించి చర్చించి రాష్ట్ర ప్రభుత్వం యొక్క సంపూర్ణ సహకారం కోరారు.

### 'వయ్యారి' మ్యూజిక్ వీడియో విడుదల




షేడ్స్ స్టూడియో అధినేత శ్రీ దేవీప్రసాద్ బలివాడ స్టోరీ, దర్శకత్వం లో 'వయ్యారి' మ్యూజిక్ వీడియో సెప్టెంబర్ 22 న వాక్స్ బీట్స్ చానెల్ ద్వారా విడుదలైంది. మంచి కాన్సెప్ట్ అద్భుతమైన చిత్రీకరణతో కూడిన ఈ వీడియో ట్రెండ్ సెట్టర్ గా నిలుస్తుందని సంగీతాభిమానులు భావిస్తున్నారు.

ఢీ ఫేమ్ డాన్స్ మాస్టర్ పండు మరియు శ్వేతా నాయుడు ప్రధాన పాత్రధారులుగా చిత్రీకరించిన ఈ వీడియోలో త్రినాథ్, జయా నాయుడు శ్రీ వాణి లతో పాటు హీరోయిన్ తండ్రి గా శ్రీ బాసంగి సురేష్ నటించారు.

వాక్స్ బీట్స్ చానెల్ తో కలిసి షేడ్స్ స్టూడియో ఇలాంటి మ్యూజిక్ వీడియోలు ఇంకా నిర్మించి విడుదల చేయాలని నిర్ణయించినట్టు దేవీప్రసాద్ తెలియచేసారు.

ఈ సందర్భంగా శ్రీ దేవీప్రసాద్ బలివాడ మరియు శ్రీ బాసంగి సురేష్ లకు లేఖ బృందం అభినందనలు తెలియచేస్తుంది.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## రాజకీయాల్లో శిష్టకరణాలు -సెప్టెంబర్ 2023



1. విశాఖపట్నం పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే శ్రీ పెతకంసెట్టి గణబాబు ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ శిష్టకరణ సాధికార సమితి కన్వీనర్ శ్రీ అక్కుమహంతి రాజా గారు గాజువాక మరియు పశ్చిమ నియోజక వర్గం కార్యకర్తలతో వెళ్లి కలవగా, వారు ఎంతో ఆదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి చక్రధరమహంతి కవిత, శ్రీ బలివాడ సత్యారావు, శ్రీ తిలక్, శ్రీ AP కృష్ణారావు, శ్రీ పాలతేరు బాల, శ్రీమంత్రి వేంకటరావు, కుప్పిలి నరసింహ మూర్తి, శ్రీ బర్లి రామానంద, పవన్ రోహిత్, బాసంగి తిరుపతిరావు, ప్రతాపరావు శ్రీనివాసరావు, శ్రీ కరకవలస గౌరిప్రసద్, నాగుమంత్రి వేంకటేశ్వర రావు, డబ్బీరు శ్రీకాంత్, మణిపాత్రని సత్యన్నారాయణ, పొట్నూరు ఫణీంద్ర, బాసూరు శ్రీనివాస్ ఇంకా చాలామంది కార్యకర్తలు పాల్గొని ఎండను కూడా పట్టించుకోకుండా ప్రభంజనం సృష్టించారు.



2. 89 వ వార్డ్ కార్పొరేటర్ శ్రీ దాడి రమేష్ తో కలిసిన శ్రీ అక్కుమహాన్తి రాజా, శ్రీ బలివాడ సత్యా రావు తదితరులు.



3. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అయిన శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారిని మర్యాద పూర్వకంగా కలిసి మన శిష్టకరణాల సమస్యలు మరియు తెలుగు దేశం సాధికారిక కమిటీ కన్వీనర్ శ్రీ అక్కుమహంతి రాజా బాబు చేస్తున్న చంద్రబాబు భరోసా ఇంటింటా ప్రచార కార్యక్రమాలు గురించి తెలియపరచడం అలాగే శిష్టకరణ కుటుంబాలు ఆదరిస్తున్న తీరు వివరించడం జరిగింది. బలివాడ సత్యారావు తెలుగు దేశం శిష్టకరణ సాధికారిక కమిటీ విశాఖపట్నం జిల్లా కన్వీనర్.



4. విశాఖపట్నం 76వ సచివాలయం పరిధిలో గల రాజీవ్ గృహకల్ప, మారికోలన కాలనీలో పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో, 76వ సచివాలయం కన్వీనర్ శ్రీ కల్లేపల్లి శంకర్రావు.



5. గౌరవ రాజ్యసభ సభ్యులు, శ్రీ జివిఎల్ నరసింహారావు గారు, తన స్వగృహంలో శ్రీ వరలక్ష్మి వ్రతాన్ని జరిపించారు. అందులో మన శిష్టకరణ మహిళ శ్రీమతి కూరాడ పావని గారు కూడా ఉన్నారు.



6. 24-9-2023 ఆదివారంనాడు విశాఖపట్నం బీచ్ రోడ్ లోగల సాగరమాలిక కన్వెన్షన్ హాల్ లో జరిగిన బిజెపి విస్తృత మీడియా సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ మైనారిటీశాఖా మంత్రివర్యులు శ్రీమతి స్మృతి జుబిన్ ఇరానీ గారు మరియు ఇతర బిజెపి కేంద్ర మరియు రాష్ట్రనాయకులు. ఈ సమావేశంలో పాల్గొన్న మన శిష్టకరణ సీనియర్ మహిళా బిజేపి నాయకురాలు శ్రీమతి కూరాడపావని గారిని ఆప్యాయంగా పలకరించి మాటాడిన శ్రీమతి స్మృతి ఇరానీ

## షష్టిపూర్తిసందర్భంగా సావనీర్ పుస్తక విడుదల



శ్రీకాకుళంజిల్లా నరసన్నపేటలోని వి.యస్.బి కళ్యాణమండపం వేదికగా ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంటు కార్పొరేషన్ డైరక్టర్, శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ సంఘం ప్రధానకార్యదర్శి మరియు శిష్టకరణ ప్రముఖులు, నరసన్నపేట వాస్తవ్యులు శ్రీ సదాశివుని క్రిష్ణ షష్టిపూర్తి సందర్భంగా షష్టిపూర్తి సావనీర్ పుస్తకాన్ని గౌరవ శాసనసభ్యులు శ్రీ ధర్మాన కృష్ణదాసు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావు, సర్వశ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు, మురహరిరావు, సింహగిరి పట్నాయకు, గొడబ ప్రభాకరదాసు, డబ్బీరు శ్రీనివాసు మరియు పలాసా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ భవానీశంకర్ గారు, నరసన్నపేట శిష్టకరణ సంఘం సభ్యులు, పాత్రికేయులు, ఇతర సామాజిక వర్గాల స్థానిక నాయకులు, తదితరులు హాజరయినారు. ముఖ్య అతిథులు ఇతర వక్తలు కృష్ణగారి వ్యక్తిత్వాన్ని, చేస్తున్న సేవాకార్యక్రమాల గురించి విపులంగా మాట్లాడారు. తదుపరి శ్రీ సదాశివుని కృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం తరపున ప్రత్యేక సన్మానపత్రాన్ని చదివి వినిపించి, దంపతులకు అందజేసి, దుశ్శాలువనుకప్పి, పూలమాలాలంకృతులను చేశారు.

## సామాజికన్యాయ సాధికారత సదస్సు



తేది 7-9-2023 గురువారం మధ్యాహ్నం 3గం.కు గౌరవ రాజ్యసభసభ్యులు శ్రీ జి వి యల్ నరసింహారావుగారి ఆధ్వర్యంలో విశాఖపట్నంలో సామాజిక న్యాయ సాధికారత సదస్సు నిర్వహించబడినది. ఈ సందర్భంగా గౌరవ ఎంపీ మాట్లాడుతూ, శిష్టకరణం సొండి తూర్పు కాపు కళింగ వైశ్య తదితర కులాలకు సంబంధించి ఓబీసీ పై జరిగిన పురోగతి లేదా తిరోగతిపై విపులంగా వివరించారు. అసలు ఈ ఓబిసి పై కదలిక ఈరోజు నుంచి మొదలవుతుంది అని వివరించారు.

ఈనెల 13వ తేదీన ఢిల్లీలో మహారాష్ట్ర సదన్ లో ఎన్సీబీసీ పబ్లిక్ హీరింగ్ నిర్వహిస్తుందని ఈ హీరింగ్ కి సంబంధించినటువంటి అఫిడవిట్లు, వివిధ ఆధారాలతో సంబంధిత పత్రాలు క్షుణ్ణంగా తెలియజేస్తూ, ఈ కులాలకు సంబంధించిన నాయకులు 13వ తేదీ ఢిల్లీలో జరుగు ఎన్సీబీసీ హీరింగ్ ఎదుట హాజరు కావాలని తెలియజేశారు.

ఈ సందర్భంగా శ్రీ జి వి యల్ గారికి ఘనస్వాగతం తెలిపిన శిష్టకరణ ప్రముఖ నాయకులు శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావు, శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వరరావు, శ్రీమతి కూరాడ పావని, శ్రీ కంటి మహంతి బెనర్జీ, శ్రీ ఎన్ గజపతి రావు, శ్రీ బెహరా నాగభూషణ రావు, విశాఖపట్నంజిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ జి జి ప్రభాకరదాసు, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ బాసూరు శ్రీనివాసరావు, శ్రీ పి వి వి ప్రసాదరావు, శ్రీ బగ్గాం శ్రీనివాస్, దుగ్గివలస శ్రీనివాస్, శ్రీ దుగ్గివలస దివాకర్, శ్రీ హరనాథ్, శ్రీ జైతి ఉమామహేశ్వరరావు, శ్రీ మురహరరావు సురేష్, శ్రీ కుప్పిలి గణేష్, శ్రీ ఒప్పంగి నాగేంద్ర, శ్రీ గౌరీశంకర్ మరియు ఇతర ప్రముఖ శిష్టకరణనాయకులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## మోనాగ్రాఫ్ ఆన్ అల్లూరి ఆవిష్కరణ



విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా మోనాగ్రాఫ్ ఆన్ అల్లూరి ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మన శిష్టకరణ ప్రముఖులు, విశాఖపట్నం వాస్తవ్యులు, ఇండియన్ పోస్టల్ సర్వీసెస్ అసిస్టెంట్ డైరెక్టరు (విజిలెన్స్ ) అయిన శ్రీ ఉరిటి నాగాదిత్యకుమార్ పాల్గొన్నారు (ఫోటోలో ఎడమనుండి రెండవవ్యక్తి). వీరికి అభినందనలు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## రాష్ట్ర బీసీ సంఘాల సమావేశం లో శిష్టకరణాల పాత్ర



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సామజిక వర్గాల సమావేశం తేది 13.09.2023 ద్వారకానగర్ పౌరగ్రంధాలయం విశాఖపట్నం లో ప్రారంభమైనది.

ఈ కార్యక్రమానికి వివిధ సామాజిక వర్గాలతో పాటు, బీసీల పైన మనకు ఆహ్వానం మేరకు, విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ GG ప్రభాకర్ దాస్ హాజరైరి. శ్రీ దాస్ గారు మాట్లాడుతూ, శిష్టకరణాలు BC లో కూడా ఉండి చాలా సమస్యలు తో వెనుకబడి ఉన్నారు. అన్ని సామాజిక వర్గాలలో ఉండే సమస్యలు అందరం ఐక్యత తో పోరాడి సాధించుకుందాం అన్నారు.

BC సంఘ నేతలు తో మేము కూడా కలిసి పనిచేయుటకు, ఎప్పుడు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పలు BC సంఘాల నేతలు పాల్గొన్నారు. శిష్టకరణాలు రాష్ట్రంలో బీసీ లో ఉండి కేంద్ర వెనుకబడిన తరగతుల జాబితాలు ఇప్పటి వరకు చేర్చలేదు. వారికీ ఓబీసీ లో చేర్చాలని వివిధ బీసీ సంఘాలు తీర్మానించాయి.

విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం నుంచి బీసీ సంఘాల సమావేశం లో పాల్గొన్న.శ్రీ గొడబ ప్రభాకర్ దాస్, మరియు రామ్ శంకర్ గారికి అభినందనలు.

## నాలుగు కులాలతో సమావేశమైన ఎన్సీబీసీ



13 సెప్టెంబర్ నాడు నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ (ఎన్సీబీసీ) ఢిల్లీలోని న్యూ మహారాష్ట్ర భవన్లో శిష్టకరణాలు, సొండీలు, తూర్పు కాపులు, కళింగ వైశ్యులతో సమావేశమై రాష్ట్రంలో ఓబిసి స్టేటస్ ఆయా కులాలకు వచ్చే విధంగా సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన అంశాలపై సమావేశం అయ్యారు. ఈ మేరకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పైన పేర్కొన్న నాలుగు కులాలకు సంబంధించిన ప్రతినిధులు అంతా హాజరై తమ గోడు వినిపించారు. త్వరలో 40 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న సందర్భంలో ఈ సమావేశం రాష్ట్ర ప్రభుత్వ బీసీ కమిషన్ తో కలిసి రికమండేషన్స్ స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సుముఖంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, లోక్సభ సభ్యులు కింజరా రామ్మోహన్ నాయుడు, బెల్లా నా చంద్రశేఖర్ తదితర ప్రముఖుల రికమండేషన్స్ మేరకు త్వరలోనే ఓబిసి సాధ్యపడుతుందని ఆశాభావంతో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా త్వరలోనే ఈ దీర్ఘకాల సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ పార్లమెంట్లో కూడా దీనిపై చర్చ జరిగింది. త్వరలోనే ఈ నాలుగు కులాలకు ఆంధ్రప్రదేశ్లో ఓబీసీ స్టేటస్ రానుందని స్పష్టమవుతుంది .

శిష్టకరణ సామాజిక వర్గము తరుపున శ్రీ మతి కూరాడ పావని, శ్రీమతి అనూష పట్నాయక్ కంటి మహంతి, శ్రీ పొలమహన్తి ఉమామహేశ్వర్ రావు, శ్రీ ఎస్.ఎన్ .కె., మహంతి, శ్రీ అరికతోట చంద్రమౌళి, అనర్గళముగా మాట్లాడి తమ అభ్యర్ధన లను కమిటీ ముందు ఉంచి విజయవంతముగా తిరుగు పయనమయ్యారు.

## కార్పొరేషన్ ఛైర్పర్సన్ చే టీచర్స్ డే సందర్భముగా సన్మానం

ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ శ్రీమతి అనూష శశిధర్ పట్నాయక్ ఆధ్వర్యంలో 5-9-2023 నాడు పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన ఐదుగురికి ఘనంగా సత్కరించారు. ఆరు జిల్లాలకు ఆర్.జె.డి గా వ్యవహరిస్తున్న శ్రీమతి మణిపాత్రుని జ్యోతి కుమారి గారు, మన్యం జిల్లా డిఎస్పీ బలివాడ నాగేశ్వరరావు గారు, సినీ నిర్మాత బాలాజీ రామలింగం గారు, పౌరాణిక నటులు డొంకాడ రామచంద్ర రావు గారు, సినీ దర్శకులు దుగ్గివలస దివాకర్ లను శాలువా తో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అనుషా పట్నాయక్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్స్ తీర్చిదిద్దిన వివిధ ప్రముఖులను సత్కరించడం ద్వారా నేటి తరం యువత లో స్ఫూర్తి నింపాలనే సంకల్పం తో సత్కారాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఏ రంగంలో రాణించాలన్నా ఆ రంగంలో నిష్ణాతులైన గురువే కీలకమన్నారు.

ఏపీ శిష్టకరణ సంఘం అధ్యక్షులు ఎస్.ఎన్.కే. మహంతి గారు మాట్లాడుతూ శిష్టకరణ కులానికి చెందిన ప్రతిభ గలవారిని స్పూర్తి గా తీసుకొని శిష్టకరణ యువత వారు ఎంచుకున్న రంగాల్లో రాణించాలన్నారు. ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి గారు మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన వారిని వారి సేవలకు గుర్తింపు గా సత్కరించడం ఆనందదాయక మన్నారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ కె. వెంకటేశ్వర బెనర్జీ గారు, వివిధ శిష్టకరణ సంఘాల నాయకులు జయతి ఉమామహేశ్వరరావు గారు, దుగ్గివలస శ్రీనివాస్ గారు, లంక మోహన్ రావు గారు వంతరం చంద్రమౌళి గారు, డి. హరనాథ్ గారు, కే. చంద్రమోహన్ గారు, పి. వెంకట రమణమూర్తి గారు, తదితరులు పాల్గొన్నారు.

## కూర్మన్నపాలెం సంఘ భేటీ లో డా. అరుణ్ పట్నాయక్



ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న కూర్మన్నపాలెం శిష్టకరణాల సంఘం ఇతర శాఖలకు ఆదర్శంగా నిలుస్తుందని చత్తిష్ ఘడ్ అమిటీ యూనివర్సిటీ డైరెక్టర్, అటల్ బిహారి వాజ్ పేయ్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్సభ్యులు, పొలిటికల్ ఎనాలసిస్ట్ డాక్టర్ శివమ్ అరుణ్కుమార్ పట్నాయక్ అన్నారు. కూర్మన్నపాలెం శాఖకార్యాలయంలో, రాఖీల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రేమ, అనురాగాలకు రాఖీ ప్రతీక నిలుస్తుందన్నారు.

ఓబీసీ సాధనకు జాతీయ స్థాయిలో న చర్చ జరుగుతుందని, త్వరలోనే సాధించే అవకాశాలు, ఉన్నాయన్నారు.

ఈ విషయాన్ని ఇప్పటికే కేంద్ర మత్రుల దృష్టికి ..... అసోసియేషన్ సేవ ఓమంచివిషయమన్నారు. అన్ని

సంఘాలు ఒక త్రాటిపైకి వచ్చి ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి శ్రీ డి. సత్యారావు, శ్రీ గంగవరం గోపి, ప్రతినిధులు సర్వశ్రీ ఉర్లాం ప్రసాద్, గర్భం నాగేశ్వర రావు, కె.ఎస్.ఆర్ పట్నాయక్, బి. వేణుగోపాలావు, కె. చంద్రమోహన్, నీహెచ్. సుధాకర్, జీవీఆర్. మౌళి, ఎస్. కిషోర్కుమార్, పి. చరణ్, ఎస్. మనోజ్ పాల్గొన్నారు.

## కేంద్ర సామాజిక న్యాయశాఖ సహాయ మంత్రికి వినతి పత్రం



26-9-2023 నాడు విశాఖపట్నం లోని బీచ్ రోడ్ లో గల బిజెపి పార్టీ ఆఫీసులో గౌరవ కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి శ్రీ నారాయణ స్వామి విశాఖ విచ్చేసిన సందర్భంగా బిజెపి ఎంపీ శ్రీ జీవీఎల్ నరసింహారావు నేతృత్వంలో ఇటీవల తమ సామాజిక వర్గాలకు ఓబీసీ సాధనకై ఢిల్లీ వెళ్లి పబ్లిక్ హియరింగ్ లో పాల్గొన్న కులాల వారి తో పాటు మన షిష్టకరణ నాయకులు వారిని ప్రత్యక్షంగా కలుసుకుని ఓబీసీ, ఇతర సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలు అందించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ బెనర్జీ, శ్రీ ఎస్ ఎన్ కె మహంతి, శ్రీ గజపతిరావు, శ్రీ ఆరికతోట చంద్రమౌళి, శ్రీ సన్ మూర్తిగారు, శ్రీమతి కూరాడపావని, శ్రీ సదాశివుని లక్ష్మణరావు, శ్రీ తుంబలిప్రసాదరావు, శ్రీ గొడబ ప్రభాకరదాసు, శ్రీ బాసూరి శ్రీనివాస్, శ్రీ బగ్గాం శ్రీనివాస్, శ్రీ మానాపురం సురేష్ మరియు ఇతర ప్రముఖ శిష్టకరణనాయకులందరూ పాల్గొని, గౌరవ కేంద్ర సామాజిక న్యాయశాఖ సహాయమంత్రివర్యులు శ్రీ నారాయణ గారికి శిష్టకరణాల ఓబిసిలో చేర్చేవిషయంలో ఆలస్యంలేకుండా తొందరగా సిఫార్సుచేసి ఈ వెనుకబడిన సామాజికవర్గానికి న్యాయంచేయవలసినదిగా కోరుతూ వినతిపత్రాన్ని గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ జి వి యల్ నరసింహారావు సమక్షంలో అందజేశారు.

# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్, ఇతర రాష్ట్రాలు

## వేలూరు కరుణీగర్ మున్నేట్ర సంఘం సర్వసభ్య సమావేశం

తమిళనాడు వేలూరు కరుణీగ(కరణం) సంఘం వారు వేలూరు నందు కరుణీగ సంఘం కార్యాలయము నందు నిర్వహించిన సర్వ సమావేశమునకు ఆంధ్రప్రదేశ్ నుంచి కరుణీగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున అవిలాల శ్రీధర్ మరియు చిత్తూరు జిల్లా శిర్ కరుణీగర్ యువజన సేవా సంఘం నుంచి కరణం నిరంజన్ బాబు పాల్గొన్నారు.

ఈ సమావేశమునకు దక్షిణ భారత కరుణీగర్ సంఘం నాయకులందరూ హాజరయ్యారు. మధ్యాహ్నం దక్షిణ భారత కరుణీగర్ ఫెడరేషన్ ముఖ్య సమావేశంలో, ఆంధ్రప్రదేశ్ నందు గల కరణాలు శిష్టకరణాలు ఒకటేనని రాష్ట్రమంతటా ఉన్న కరణాలు శిష్టకరణాలు ఐక్యం కావాలని మరియు దక్షిణ భారత కరుణీగర్ ఫెడరేషన్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని శ్రీధర్, కరణం నిరంజన్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరుణీగర్ సంఘం నాయకులు, కరణం కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సి.జి.ఎస్.కె.ఎ ఆత్మీయ కలయిక 2023



చత్తీస్ ఘడ్ శిష్టకరణం అసోసియేషన్ ను ఏకం చేయడానికి సర్వశక్తిని, సానుకూలతను కూడగట్టాలని శ్రీ యు రవి పట్నాయక్ ఇచ్చిన పిలుపు మేరకు సభ్యులందరూ 2023 సెప్టెంబర్ 17న హోటల్ ఆదిత్యలో సమావేశమయ్యారు. సుదీర్ఘ విరామం తర్వాత, అలసమైన, ఒత్తిడి నిండిన జీవితం నుండి ఇది చాలా పునరుత్తేజకరమైన, ఉత్తేజకరమైన ఉపశమనం.



శ్రీ బి.రమేష్ పట్నాయక్ కు గ్లోబల్ హ్యూమన్ పీస్ వారు గౌరవ డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్) ప్రదానం చేయడంతో ఇది మరింత ప్రాముఖ్యత సంతరించుకుంది.




సి.జి.ఎస్.కె.ఎ కుటుంబ సభ్యులు మన శిష్టకరణ గాయకుల పాటలను, మరియు రుచికరమైన ఫలాహార స్ప్రెడ్ తో కార్యక్రమాన్ని ఆస్వాదించారు. సమూహ ప్రార్థనా గీతంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. రమేష్ అంకుల్ సాధించిన విజయాలను తన వాక్చాతుర్యంతో వ్యక్తపరుస్తూ శ్రీ రాజు మంత్రి శ్రీకారం చుట్టారు.



అనంతరం బి.రమేష్ పట్నాయక్ ను ప్రముఖ సభ్యులు ఘనంగా సన్మానించారు.

శ్రీమతి రాజకుమారి పాత్రో, శ్రీ సి.హెచ్.తిరుపతిరావులు శ్రీ యు.రవి పట్నాయక్, యు.సరళలను సన్మానించడం ఈ కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది.








## భిలాయ్ లో గణేష్ ఉత్సవాలు

శ్రీ నాగుమంత్రి మహేష్, భిలాయి ప్రతి సంవత్సరం గణేష్ పండుగను ఘనంగా జరుపుకుంటారు. గణేష్ విగ్రహం, పూజా సామగ్రి, ప్రసాదాలను స్పాన్సర్ చేస్తారు. శిష్టకరణాలు సభ్యులతో కలిసి అఖిల భారత గార్డ్స్ కౌన్సిల్, భిలాయ్ మార్షల్ యార్డ్ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ పక్కి శివాజీ వారిచే నివేదించబడింది.



## ఛత్తీస్ గఢ్, రాయ్ పూర్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎల్లప్పుడూ అనేక విధాలుగా ఉపాధ్యాయులను గౌరవిస్తూ జరుపుకుంటారు, కాని ఈసారి తిలక్ భారతి పాఠశాలలో, నిష్క్రమిస్తున్న విద్యార్థులు (12 వ తరగతి) థ్యాంక్స్ గివింగ్ వేడుకగా జరుపుకున్నారు. అధ్యాపకులకు కృతజ్ఞత తెలిపే ఒక ఉదాత్తమైన కార్యం కోసం కళాశాల విద్యార్థులందరూ గుమిగూడాలనే అందమైన సందేశంతో ఇది జరిగింది.

ఈ సందర్భంగా విద్యార్థులు టిబిఎస్ లో చేరినప్పటి నుండి తమ జ్ఞాపకాలను పంచుకున్నారు మరియు జీవితంలోని ప్రతి రంగంలో ఉపాధ్యాయుల అంకితభావం మరియు సహకారాన్ని కొనియాడారు.

టిబిఎస్ నుండి నేర్చుకున్న విషయాలు మరియు విలువలను అనుసరిస్తామని వారు వాగ్దానం చేశారు.

అలాగే, మన సామాజిక వర్గానికి చెందిన శ్రీమతి వాణీరావు నడుపుతున్న పద్మావతి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.

## రాయ్‌పూర్ జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్: శ్రీమతి రాజ్ కుమారి పాత్రో అధ్యక్షతన

జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 11 సెప్టెంబర్ 2023న రాయ్‌పూర్ ఛత్తీస్‌గఢ్‌లో జరిగింది. కామన్వెల్త్ గేమ్స్ వెయిట్ లిఫ్టర్ ఛాంపియన్ అయిన శ్రీ రుస్తుమ్ సారంగ్ నిర్వాహకుడు. ఈ కార్యక్రమం శ్రీమతి రాజ్ కుమారి పాత్రో అధ్యక్షతన జరిగింది. ఈ ఆలోచనాత్మక సంఘటన వెనుక ఉన్న యువకులందరినీ ఆమె ప్రశంసిస్తూ, ఆత్మీయమైన క్రీడలను ప్రోత్సహించడానికి ఇటువంటి విలువైన పోటీలను నిర్వహిం చాలని కోరారు.

బహుమతి ప్రదానోత్సవం విజయవంతంగా ముగిసింది. ఆ కార్యక్రమానికి హాజరైన నేను కూడా యువ, ఉత్సాహభరిత పోటీదారుల స్ఫూర్తిని ఆస్వాదించాను.





- ఆర్తి పట్నాయక్

# సౌభ్రాతృత్వ పుట — ఏ.ఐ.పి.ఎస్.కే.ఏ

## 'వనిత వేదిక'లో జన్మాష్టమి, గణేష్ చవితి వేడుకలు

గణేష్ పూజ సందర్భంగా వేడుకల ఫోటోలను పోస్ట్ చేయమని అడిగారు.



ఖరగ్ పూర్ కేవీ విద్యాసాగర్ పిల్లలు, శ్రీ మండ కుర్తి మురళి గారి మనుమలు చి.శ్రేయాన్ష్ & చి.శ్రీజ



బెంగళూరు శైలేష్ పట్నాయక్, శ్రీమతి కె.పద్మజ గారి మనవరాలు




అమెరికాకు చెందిన శ్రావణ్ రాయగడ రెండో కుమారుడు, సుజీవ్ పాత ఫొటో

"ఇంట గెలిచి రచ్చ గెలవాలి అంటారు.
పూజ అలంకరణలు, పూజలు, పూలు మామిడి ఆకుల సిద్ధము చేయుట, పూజ ఏర్పాట్లు, భక్తి భజనలు పాటలు మొదలైనవాటిలో మన పిల్లలను పాల్గొనమని ప్రోత్సహిస్తే, వారు మన సంప్రదాయాలను ఆస్వాదించి, ప్రీతిని పెంచుకుంటారు. మన సాంప్రదాయ పండుగలు, పూజ అలంకరణలలో, మన పిల్లలతో సహా మొత్తం కుటుంబం పాలుపంచుకుంటారని ఆశిస్తున్నాను. మన ఈ సమూహం ఒక పాఠశాల లాంటిది. సమాజం నుంచి రోజురోజుకు కనుమరుగవుతున్న మన సంప్రదాయాలు, ఆచారాల గురించి మన తరానికి తెలియజేయాలి."

*- వాడాడ ఉమామహేశ్వరరావు*




కేవలం అలంకరించిన చిత్రాలకు మాత్రమే కాకుండా, గణపతి పట్ల మీ భక్తి మరియు అంకితభావానికి ప్రత్యేక ఆశీర్వాదాలు పొంది, ప్రశస్త ధృవీకరణ పత్రాలను పొందిన మహిళా 'భక్తుల' అందరికీ అభినందనలు. ఈ విధంగా తల్లులు తమ పిల్లలను ఆధ్యాత్మికత వైపు నడిపించవచ్చు. ఇది మీ ఉమామహేశ్వర్ అంకుల్ తీసుకున్న మంచి చొరవ.

*- రాజ్ కుమారి పాత్రో*

వినాయకుడు భోజన ప్రియుడు. అందుకే కనీసం 21 రకాల వంటకాలు చెయ్యాలంటారు . అన్ని రకాలు చెయ్యాలేం కాబట్టి తనకిష్టమైన కనీసం 5 లేక 9 రకాల వంటకాలు చేసి నివేదన చేస్తే మంచిది. శక్తి కొలది ఎన్ని చేసినా స్వీకరిస్తాడు.అభయమిస్తాడు గణేశుడు.పార్వతి చేసిన వంటకాలను తానొక్కడే కాదు, తన స్నేహితులతో కలసి ఆరగిస్తాడు. అతనికి ఇష్టమైనవి 5 రకాల పిండి వంటలు .అన్నీ బియ్యం పిండితో చేసినవి. 1. కుడుములు, 2. పూర్ణకుడుములు, 3. జిల్లేడు కాయలు, 4. బెల్లం తాలికలు, 5. మోదకాలు. పాలు, బెల్లం, వేసి పాల తాళికలు చేస్తారు. బెల్లం, పెసరపప్పు వేసి ఉండ్రాళ్ళు చేస్తారు. మరో నాలుగు రకాలు కూడా ఇష్టమైనవి. అవి 1. పులిహోర 2. దధ్ధోజనం, 3. గారెలు, 4. లడ్డు, 5. పరమాన్నం. ఇష్టమైన వండని ఆహారం వడపప్పు, పానకం, చలిమిడి 21 రకాల ఫలాలు. గరిక అంటే గజాననుకి ప్రీతి. వినాయకచవితి నాడు గరిక మరియు 21 రకాల పత్రితో పూజిస్తారు.

*- విజయ కుమారి*

















**ఈ క్రింది సభ్యులు పాల్గొన్నారు : (శ్రీమతి లు)**

01. డి.అనురాధ, ఖరగ్ పూర్
02. డాక్టర్ బలివాడ మాధురి (విశాఖపట్నం)
03. దశమంతరావు బాలమణి, హైదరాబాద్
04. బలివాడ శ్వేత, విశాఖపట్నం
05. దశమంతరావు కావ్య, విజయనగరం
06. యామిని రాయగడ, చెన్నై
07. దశమంతరావు మంజుశ్రీ, ఖరగ్ పూర్
08. మణిపాత్రుని సబిత, ముంబై
09. మంత్రి సత్య కవితా పట్నాయక్, హైదరాబాద్
10. జె.విజయ కుమారి, విశాఖపట్నం
11. పి.మాలతీ పట్నాయక్, కోల్కతా
12. డి.రామ సత్యాదేవి, కోల్కతా
13. కె.విజయలక్ష్మి, టాటా
14. ఎన్.అరుణ కుమారి, ఖరగ్ పూర్
15. వి.ప్రియాంక, అబు ధాబి
16. డి.శిల్పా, న్యూఢిల్లీ
17. కె.పద్మజ, ఖరగ్ పూర్
18. కె.నిరుపమా దీప్తి పట్నాయక్, నాగాలాండ్
19. డి.ప్రభాకర్, రాయిపూర్
20. టి.ఆర్.పి.పట్నాయక్, సిమిలిగూడ
21. జగదీశ్వరి పట్నాయక్, రాయిపూర్
22. పక్కి స్మితా పట్నాయక్, విశాఖపట్నం
23. వి.మంజుల, రాయగడ
24. ఎన్.తుషార్ పట్నాయక్, హైదరాబాద్
25. కవితా పట్నాయక్
26. పి.త్రివేణిరావు, రాయిపూర్
27. డి.లక్ష్మీప్రసన్న, విశాఖపట్నం
28. బలివాడ కాంచనమాల, హైదరాబాద్

# కలం స్నేహితులు

## తానా ప్రశంసాపత్రాలు

తానా (TANA) ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో 09.09.2023న జరిగిన అంతర్జాల అంతర్జాతీయ స్థాయి సాహిత్య సమ్మేళనంలో శ్రీ డబ్బీరు వెంకట రమణ మూర్తి (శరత్కవి) సాహితీ ప్రజ్ఞను గుర్తించి తానా సమన్వయకర్త శ్రీ చిగురుమళ్ళ శ్రీనివాస్ ప్రశంసాపత్రాన్ని ప్రదానం చేసారు.




## చిత్ర కవితలు

మన గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. రాత్రి 8 గం:లకు ముగించబడుతుంది. ఈలోగా సభ్య కవులు చిత్రాన్ని చూసి మంచి కవితలు రాసి పంపించగలరు. 10 లైన్స్ మించకుండా, చిత్రంపై మినికవితలు, అర్థవంతమైన పదాలతో ఎక్కువ భావాన్ని ఇచ్చే టట్టు రాయండి. (వ్యాసాలు రాసేటట్టు కాకుండ.)




అభినందనల వెల్లువ ఈ కార్యక్రమము ముగిసిన తరువాతనే చెప్పండి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*
*అడ్మిన్స్ బృందం, కలం స్నేహితులు కళావేదిక*





(2023 అక్టోబర్ నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.)

## పలు కార్యక్రమాల్లో శ్రీ ప్రభాకర్



1. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం మరియు సేవ సంస్థల గురజాడ స్మారక అవార్డు, గురజాడ 161వ జయంతి సందర్భంగా స్వీకరిస్తున్న శేఖరమంత్రి ప్రభాకర్, 21-9-2023. చిత్రం లో రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు గారు ఇతర అతిథులు ఉన్నారు.



2. ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారికి విశాఖపట్నం సహృదయసాహితి సత్కారం, విశ్వనాథ సత్యనారాయణ గారి 128వ జయంతి సందర్భంగా 10-9-2023 విశాఖలో అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ గారిచే.
3. విశాఖపట్నం లో విశ్వనాథ సాహిత్య పీఠం నిర్వహణలో జరిగిన విశ్వనాథ సత్యనారాయణ గారి 128వ జయంతి కార్యక్రమం లో నిర్వహించిన అష్టావధానం లో పృచ్ఛకునిగా సత్కారం స్వీకరిస్తున్న శేఖరమంత్రి ప్రభాకర్ 10-9-2023



# వ్యవస్థాపక సీమ

## అక్టోబర్ 8న హైదరాబాద్‌లో రెసిన్ ఆర్ట్‌లో బిగినర్స్ ఫ్రెండ్లీ వర్క్‌షాప్



అజిత్ సాయికృష్ణ చిలకలపల్లి స్వయంకృషితో గత నాలుగేళ్లుగా ఆర్ట్ అభ్యసిస్తున్నారు. ఆయిల్ పెయింటింగ్, యాక్రిలిక్ పెయింటింగ్ మరియు చార్కోల్ వంటి అనేక కళా మాధ్యమాలతో పాటు రెసిన్ మరియు క్లే ఆర్ట్స్ వంటి క్రాఫ్ట్ తయారీలో అతను ప్రావీణ్యం పొందారు. కొన్ని కార్పొరేట్ వర్క్ షాప్ లు చేసిన ఆయన ఇపుడు రెసిన్ ఆర్ట్ కోసం హైదరాబాద్ లో సొంత వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు.

అక్టోబర్ 8న అతని బిగినర్స్ ఫ్రెండ్లీ వర్క్‌షాప్‌లో చేరండి మరియు మీ స్వంత అద్భుతమైన బీచ్ క్లాక్‌ని సృష్టించండి.

**'మీరు ఏమి తయారుచేసారో మీ ఇంటికి తీసుకెళ్లండి'!**

ఈ వర్క్‌షాప్‌లో, అతను రెసిన్‌ను కలపడం మరియు పోయడం యొక్క మాస్టర్ టెక్నిక్‌ల గురించి మీకు బోధిస్తారు.

- వివిధ రకాల రెసిన్లు, పిగ్మెంట్లు మరియు రెసిన్ కాస్టింగ్ యొక్క బేసిక్స్ గురించి క్లుప్తంగా.
- అన్ని టెక్నిక్స్ మరియు ట్రిక్స్ పూర్తిగా వివరించబడతాయి.
- మీకు అవసరమైన పదార్థాలను ఎక్కడ పొందవచ్చో వీరు మీకు తెలియజేస్తారు మరియు మీ మొదటి రెసిన్ గడియారాన్ని ఎలా సృష్టించాలో దశల వారీ మార్గదర్శిని అందిస్తారు .
- రెసిన్ ఉపయోగించేటప్పుడు భద్రత మరియు జాగ్రత్తలు.

| | | |
|---|---|---|
| తేదీ | : | ఆదివారం 08, అక్టోబర్ 2023. |
| సమయం | : | 10am-12:30pm. |
| మోడ్ | : | ఆఫ్‌లైన్ |
| రిజిస్ట్రేషన్ ఫీజు | : | ₹2500 |
| స్థానం | : | కోకర్మా-కోవర్కింగ్ స్పేస్, ఇనార్బిట్ మాల్ దగ్గర, దుర్గం చెరువు. |
| సంప్రదించండి | : | 9701096517 |

# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | సుష్మ |
| ఇంటిపేరు | జైన |
| తండ్రి పేరు | జె.వి.వి.భాస్కర్ |
| గోత్రం | వశిష్ఠ |
| పుట్టిన తేది | 13-Apr-1996 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి డేలోరమా, టొరంటో, కెనడా |
| పనిచేసే స్థలం | కెనడా |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | కెనడా; |

| | |
|---|---|
| పేరు | జ్యోత్స్న |
| ఇంటిపేరు | కుప్పిలి |
| తండ్రి పేరు | కె.జగదీష్ |
| గోత్రం | ఉలిశేశ్వర |
| పుట్టిన తేది | 9-May-1996 |
| నక్షత్రం | ఉత్తరాషాఢ |
| ఎత్తు | 5' 1" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఇంటెల్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | BTECH; |

| | |
|---|---|
| పేరు | పద్మశ్రీ |
| ఇంటిపేరు | ముంగండ |
| తండ్రి పేరు | ఎం.వి.వెంకటేశ్వరరావు |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 20-May-1986 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 3" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | పుట్టిన తేదీ '80-'85, BTECH; |



| | |
|---|---|
| పేరు | దిలీప్ కుమార్ |
| ఇంటిపేరు | శివ్వం |
| తండ్రి పేరు | ఎస్.రామసుధాకర్ రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 4-Jun-1989 |
| నక్షత్రం | రోహిణి |
| ఎత్తు | 5' 6" |
| రంగు | |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | పుట్టిన తేదీ '90-'95, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | వెంకట సాయి గౌతమ్ |
| ఇంటిపేరు | దువ్వూరు |
| తండ్రి పేరు | డి.వి.ఎస్.ప్రసాదరావు |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 11-Aug-1995 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి అమెజాన్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | BTECH, తెలుగు స్టేట్స్, |

| | |
|---|---|
| పేరు | దిలీప్ |
| ఇంటిపేరు | నడుకూరు |
| తండ్రి పేరు | భానోజీ రావు |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 31-Jan-1991 |
| నక్షత్రం | ఆశ్లేష |
| ఎత్తు | 5' 8" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి క్రెడెన్సిస్ సొల్యూషన్స్ ప్రైవేట్ |
| పనిచేసే స్థలం | ఇంటి నుండి పని |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | శశికాంత్ |
| ఇంటిపేరు | వంతరామ్ |
| తండ్రి పేరు | వి.రఘు బాబు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 23-Nov-1987 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఎఫ్‌సిఐ-ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా |
| పనిచేసే స్థలం | ఆముదాలవలస; శ్రీకాకుళం |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | సందీప్ కుమార్ |
| ఇంటిపేరు | నందిగాం |
| తండ్రి పేరు | ఎస్.కామేశ్వరరావు |
| గోత్రం | శ్రీవాత్సవ |
| పుట్టిన తేది | 19-Jun-1995 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి జెపి మోర్గాన్ & చేజ్ |
| పనిచేసే స్థలం | ముంబై |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఐటీ ఉద్యోగం, వైజాగ్, విజయనగరం |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# మన సంపదలు

## త్యజించుట

ఆధ్యాత్మిక అభ్యాసాలలో త్యజించడం ఒక ముఖ్యమైన అంశం. త్యజించడం వివిధ స్థాయిలలో జరుగుతుంది. ఆధునిక ప్రపంచంలో మనస్సుకు ప్రాధాన్యత చాలా ఎక్కువ, మరియు మనిషి మనస్సు చేయగలిగిన పనులను చాలా మెచ్చుకుంటాడు. ఆధునిక ప్రపంచం అంతా మనసును కీర్తించడమే. మనస్సు అలాంటి ఒక శక్తివంతమైనదననడంలో సందేహం లేదు. ప్రాపంచిక విషయాలలో విజయవంతమైన పురుషుల కంటే సన్యాసులు దానిని చాలా లోతుగా అర్థం చేసుకుంటారు. ప్రాపంచిక వ్యవహారాలలో మనస్సు వాచక విషయాలతో మరియు, ఆసక్తి ఉన్న వస్తువులు, కళలు, చేతిపనులు మొదలైనవాటిలో నిమగ్నమై ఉంటుంది. మనుషులు ప్రాపంచిక వస్తువుల సంపదను పొందేందుకు మనస్సు యొక్క ఉపయోగాన్ని మెరుగుపరచడం మరియు పదును పెట్టే శిక్షణలో ఉంటారు. అయితే ఆధ్యాత్మిక సాధువులు సరిగ్గా దానికి విరుద్ధంగా పనులు చేస్తున్నట్లు అనిపిస్తుంది.

ధనాన్ని వదులుకోవడం, అభిరుచులను వదిలివేయడం, పెద్ద స్నేహితుల సర్కిల్‌ను వదిలివేయడం మొదలైన వాటితో త్యజించడం ప్రారంభించవచ్చు. అవి సాధారణంగా త్యగింపులో మొదటి స్థాయి. ప్రపంచం యొక్క మాయలో నిమగ్నమై ఉన్న మనస్సు, ఆత్మ యొక్క శక్తిని ఎల్లప్పుడూ ప్రాపంచిక విషయాలలో వినియోగిస్తుంది. ఇది సూపర్ కంప్యూటర్ యొక్క కంప్యూట్ శక్తిని వృధా చేయడం లాంటిది. అభివృద్ధి చెందిన సాధువులు మరియు యోగులు మనస్సును ఏ విషయంలోనూ నిమగ్నం చేయకుండా ఉంచడం నేర్చుకుంటారు. ఇది భావోద్వేగాలను త్యజించినప్పుడు మాత్రమే జరుగుతుంది. ఆ దశలో సాధువులు భావోద్వేగాలు జీవితానికి ప్రధానమని విశ్వసించడు మరియు అవి ప్రపంచ విషయాలలో మనస్సును విడదీయడానికి అంతరాయాలను కలిగిస్తాయి. యోగి మనస్సును ప్రపంచం నుండి విడదీయడంతో, అతని అంతర్గత శక్తి పెరుగుతుంది. అతను సమదృష్టితో ఉంటాడు. అతని అంతర్గత శక్తి పెరిగేకొద్దీ అతను అంతిమ వాస్తవికతతో అనుసంధానము అవగలే స్థితికి చేరుకుంటాడు.

మూలంతో లేదా ఏకత్వంతో అనుసంధానించే ప్రయాణంలో, మనస్సును త్యజించడం చాలా ఉన్నత స్థాయి. అనేక జీవితాల కాలంలో మనస్సును ప్రపంచంతో నిమగ్నం చేసి వస్తూఉండడమువలన మనస్సును వదిలివేయడం సులభంకాదు. సాధువు ఎరుకను మనస్సునుండి విడదీసినప్పుడు అతని శారీరక శక్తిని వృధాకాకుండా కాపాడుకునే సామర్థ్యం పెరుగుతుంది మరియు అతని యొక్క గమనించే సామర్థ్యం పెరుగుతుంది. ఒక సాధారణంగా నిమగ్నమైన మనస్సు గమనించలేని సూక్ష్మమైన వాటిని తను గమనించగలిగే సామర్థ్యము పెరుగుతుంది. అటువంటి సాధువు సిద్ధులను (అతీంద్రియ శక్తులు) పొందగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాడు, ఇది నిజంగా మానవుని యొక్క నిజమైన స్వభావం. ఒక యోగి అటువంటి శక్తులలో మునిగిపోడు లేదా మనస్సును అలాంటి శక్తులలో నిమగ్నం చేయడు, ఎందుకంటే అవి అతనిని దృష్టిని మాయను దాటి వెళ్ళే లక్ష్యంనుండి మరల్చగలదు. మాయ అనేది మనల్ని ప్రత్యేక వ్యక్తిగత వాస్తవాలలో ఉంచుతుంది. సర్వజ్ఞత, ఏకత్వం మరియు వాస్తవికత నుండి మనలను మరుగు చేస్తుంది. ఈ సాధన అనేక శక్తులుని ఇస్తుంది. కుండలిని జాగృతికరణ జరుగుతుంది, ఆహారం మరియు నీరు తీసుకోవలసిన అవసరం లేని స్థాయికి చేరుకోవచ్చు. వారు నిరాహారిలు అవుతారు. అటువంటి ఉత్తమ దశలలో వారు దేనిపైనా ఆసక్తి చూపరు,

ఏ విషయాన్నైనా సులభముగా సమీకరించుకునే వారి సామర్థ్యాలు పెరిగినప్పటికీ, వారికి ప్రపంచంలో నిమగ్నమయ్యే అవసరం లేదు. ఎందుకంటే వస్తుప్రధానమైన ప్రపంచమంతా మాయ తప్ప మరొకటి కాదు. అటువంటి అవధూతలు చాలా మంది ఉన్నారు. వారు సామాజిక ప్రపంచంతో పూర్తిగా డిస్‌కనెక్ట్ అయిన వారు. వారికి ఆశ్రయం అవసరం లేదు, ఏమీ అవసరం లేకుండా ప్రకృతిలో విహరిస్తారు. వారు మాయనుండి నిజంగా విముక్తి పొందిన వారు. వారు ఎల్లప్పుడు ఆత్మసాక్షాత్కారములో ఆశ్రయించి ఉంటారు.

ఏది ఏమైనప్పటికీ, సాధకునికి పునఃసృష్టి అనేది చిన్న చిన్న కోరికలను త్యజించడం నుండి మొదలవుతుంది మరియు సాధారణ విషయాలు మరియు అభిరుచులపై ఆసక్తిని కోల్పోవడంతో ప్రారంభమవుతుంది. మనుషులు పెద్దవారయ్యే కొద్దీ, వారు దీనిని గ్రహించడం ప్రారంభిస్తారు మరియు సహజంగా ప్రాపంచిక విషయాలపై ఆసక్తిని కోల్పోతారు. అయితే యోగిగా, ఒకరు దానిని అభ్యాసం చేయాలి మరియు త్యజించుటలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి. వీలైనంత చిన్న వయస్సులో, అభ్యాసము చేయడమువలన, అదే జీవితంలో అతని విముక్తికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.



- గిరిధర్ పట్నాయక్

# ప్రతిభాస్థలి

## ప్రవర్తమాన శిష్టకరణ ప్రతిభ



వత్సల రావు ముంబై తయారు చేసిన గణేశ విగ్రహం




ముంబైకి చెందిన రోహిత్ కుప్పిలి చంద్రయాన్ డ్రాయింగ్



శ్రీమతి ప్రవంతి చౌదరి రావు మెల్‌బోర్న్, ఆస్ట్రేలియా తయారు చేసిన గణేశుడు

# మన యూట్యూబర్ లు


## Dr Chowdari Prasad featured in channel ‘Kahani Hum Sab Ki’

ఐస్కా బెంగళూరు వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చౌదరి ప్రసాద్ 2023 సెప్టెంబర్ 3, 10, 17 తేదీల్లో వరుసగా మూడు ఆదివారాలు కహానీ హమ్ సబ్ కీ అనే యూట్యూబ్ ఛానెల్లో పాల్గొన్నారు. https://lifearchitectsindia.com ఈ ఛానల్ ముంబైకి చెందినది. యూట్యూబ్ ఛానల్ ఇప్పటివరకు 1,270 సబ్స్క్రైబర్లతో 170 వీడియోలను పోస్ట్ చేసింది.


ఈ ఛానెల్ లో మొదటి రెండు వీడియోలు మన చుట్టూ ఉన్న అజ్ఞాత హీరోల జీవితాలను కవర్ చేసే పనిలో నిమగ్నమైన ఛానల్. పరిచయం. ఎలాంటి పరిస్థితినైనా చెడు నుంచి మంచిగా మార్చగల ఇంద్రజాల శక్తులు కలిగిన వ్యక్తులు వీరు. స్టీరియోటైప్ కు ఇమడని వారు, ఎవరూ గుర్తించనివారు, దాదాపు విస్మరించబడినవారు. ఏదేమైనా, ప్రతి విపత్తును మట్టి కొట్టి, తమ చుట్టూ ఉన్నవారిని మంత్రముగ్ధుల్ని చేసి, లేదా తమ చిన్న సామ్రాజ్యానికి రారాజు గా ఉండే ఒక వీరుడు ప్రతి ఇంటిలో ఉంటాడు.




డాక్టర్ చౌదరి ప్రసాద్ మొదటి ఎపిసోడ్ లో ఆయన ఇలా చెప్పారు "నా జీవితం ఒక రోలర్ కోస్టర్ రైడ్. నేను ప్రతి బంప్ ను సంతోషంగా ఎదుర్కొని, నా జీవితాన్ని నాటకీయంగా మార్చుకున్నాను". కోటబొమ్మాళి గ్రామానికి చెందిన ఆయన 1952 అక్టోబర్ 19న ఏపీలోని శ్రీకాకుళం (ప్రస్తుతం విజయనగరం జిల్లా) సాలూరులో జన్మించారు. ఇతని తండ్రి స్వర్గీయ శ్రీ సి.హెచ్.షణ్ముఖరావు 1956 వరకు మద్రాసు ప్రభుత్వంలో (ప్రస్తుతం చెన్నై) పనిచేసి 1959 లో అప్పటి ఆంధ్ర ప్రదేశ్ రాజధాని హైదరాబాదుకు మారారు. హైదరాబాద్ లో తన పాఠశాల, కళాశాల విద్య, వివిధ పరీక్షల్లో తన ప్రతిభ, గ్రాడ్యుయేషన్ పూర్తి చేయడానికి ఎదురైన అడ్డంకులను వివరించారు.




రెండవ ఎపిసోడ్ లో, అతను "నా నిజమైన శక్తి నా స్వీయ పాండిత్యం నుండి వచ్చింది" అని చెబుతారు. 1971 ఏప్రిల్ లో హైదరాబాద్ లోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకు ఆంధ్రాబ్యాంక్ లిమిటెడ్ నిర్వహించిన అఖిల భారత పోటీ పరీక్ష/ఇంటర్వ్యూలో ఉత్తీర్ణత సాధించి 18 ఏళ్ల వయసులోనే చదువు నుంచి ఉద్యోగానికి మారాల్సి వచ్చిందని వివరించారు. ఆరు నెలల్లోనే, అతను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎంపికయ్యారు, అక్కడ అతను గ్రామీణ శాఖలు వంటి వివిధ ప్రదేశాలు / స్థానాల్లో దాదాపు 22 సంవత్సరాలు పనిచేశారు. నాలుగు మెరిట్ ప్రమోషన్లు / ఎంపికలతో ముంబైలోని కార్పొరేట్ కార్యాలయంలో చీఫ్ మేనేజర్ స్థాయికి ఎదిగారు. గ్రాడ్యుయేషన్/పోస్ట్ గ్రాడ్యుయేషన్, బ్యాంకింగ్ డిప్లొమాలు, ఇతరత్రా కోర్సులు చేసిన ఆయనకు పలు రంగాల్లో అనుభవం, పనిచేసేటప్పుడు వృత్తిపరమైన అర్హతలు ఉన్నాయి. 40 ఏళ్ల వయసులో 1993 ఏప్రిల్ లో స్వచ్ఛందంగా ఎస్ బీఐని వీడి బెంగళూరులోని మరో ప్రైవేటు బ్యాంకులో చేరారు. ఈ క్రమంలో ఆయన అపార అనుభవం సంపాదించారు.







1999 మేలో మణిపాల్ లోని టీఏపీఎంఐలో అసోసియేట్ ప్రొఫెసర్ కమ్ చైర్మన్ - అడ్మిషన్స్ లో చేరడం ద్వారా అకడమిక్స్ లో సెకండ్ ఇన్నింగ్స్ కు ప్రారంభించారు. ఆ తర్వాత రెండు దశాబ్దాల పాటు నాలుగు ఎంబీఏ ఇన్ స్టిట్యూట్ లలో ఎంబీఏ విద్యార్థులకు, రీసెర్చ అండ్ అకడమిక్ అడ్మినిస్ట్రేషన్ బోధించడంలో నిమగ్నమయ్యారు. మూడవ ఎపిసోడ్ లో, అతను "నేను నా పరిశ్రమ అనుభవాన్ని విద్యారంగంతో ఎలా అన్వయించుకున్నాను" అని వివరిస్తూ, విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్న యువతరానికి కొన్ని విలువైన సూచనలు ఇచ్చారు.



# ఆరోగ్యమస్తు

## మెదడులో కణితులు పై అవగాహన - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు



ఈ కణితులు అనేవి ఎక్కడ కనపడినా మనకి కంగారే, అది క్యాన్సర్ గడ్డ ఏమో అని భయం అనుక్షణం మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. కణితి పైకి కనిపించకుండా కీలకమైన మెదడులో ఏర్పడితే ఆ భయానికి అంతేలేదు. ఈ కణితి మెదడులో ఏ భాగం లో ఏర్పడితే ఆ భాగం ఆధీనములో ఉన్న అవయవాలు దెబ్బతింటాయి. ఒకసారి ప్రాణాపాయం కూడా కలుగుతుంది. మెదడు మానవ మనుగడకు మూలాధారం, మన అనుబంధాలకు ఆశలకు, ఆశయాలకు, ఆలోచనలకు, మేధస్సుకు, చివరికి బాధలకు, ఇదే ఇవన్నీటికీ భాండాగారము. మానవ మెదడు అత్యంత కీలకమైనది మరియు అతి సున్నితమైనది, అందుకే శిరోధార్యంలా మన తల లో పటిష్టమైన రక్షణ వ్యవస్థ, కపాల ఎముకల గూడు మధ్యన నీటిలో ఆడుతూ భద్రంగా తేలుతూ అక్కడి నుండే మనలను నియంత్రిస్తూ ఆపాదమస్తకంని శాసిస్తుంది అంతా తానై మన జీవితాన్ని నడిపిస్తుంది.

ఇంత కీలకమైన తలలో కణితులు ఉన్నాయంటే ఉండి పుట్టలు పుట్టలుగా పెరుగుతూ ఉంటే చాలా భయమేస్తుంది. కణితి అంటే ఏమిటి ఎలా పుడతాయి అనగా - మెదడులోని కణితులు మెదడు, మెదడు చుట్టూ ఉన్న రక్షణ వలయం, డ్యూరా మేటర్ దాని పై భాగాన ఉన్న ఎముకల గూడైన కపాలం వీటి నుండి వచ్చే కొన్ని రకాల కణితి లను బ్రెయిన్ ట్యూమర్స్ లేదా మెదడులో కణితులు అంటారు. ఈ కణితులు నార్మల్ గా ఉన్న కణాలు నుండి కొన్ని వివత్కర పరిస్థితులలో రూపాంతరం చెంది కణితులు గా మారుతాయి, ఇవి ఎవరికైనా రావచ్చును, చిన్న పిల్లల్లోనూ పెద్దల్లోనూ, ఎవరికైనా ఏ వయసులోనైనా రావచ్చు.

ఈ మెదడులో కణితులు రెండు రకాలు: 1. బినైన్ బ్రెయిన్ ట్యూమర్స్ లేక క్యాన్సరు కానీ కణితులు. ఈ త్వరగా రూపాంతరం చెంది గా లక్షణాలు రావడానికి ఎక్కువ కాలం తీసుకుంటుంది. 2. క్యాన్సర్ బ్రెయిన్ ట్యూమర్స్ లేదా క్యాన్సర్ కణితులు. ఇవి త్వరగా రూపాంతరం చెంది తక్కువ కాలంలో ఎక్కువ సైజు పెరుగుతుంది. బ్రెయిన్లో ప్రెజర్ పెరిగి మెదడు కణాలు పనిచేయకపోతే రకరకాల నరాల సంబంధిత లోపాలు వస్తాయి. కాలు, చెయ్యి పని చేయకపోవడం ఇందులో 40 శాతం వరకు క్యాన్సర్ కణితులు ఉంటాయి, క్యాన్సర్ గ్రేడ్-1 గ్రేడ్ -2 గ్రేడ్-3 గ్రేడ్-4 రకాలుగా ఉంటాయి, మిగిలిన 60 శాతం క్యాన్సర్లు కానీ కణితులు ఉంటాయి,

మానవ మెదడు ఒక ఒక విస్మయాల పుట్ట తనకంటూ ఒక ఆకృతి ఉండదు, అలాంటి మెదడులో కణితులు పుట్టుకొచ్చి జీవకణాలు క్రమం తప్పి అస్తవ్యస్తంగా కనిణతలు గా పెరుగుతున్నపుడు చాలా ప్రాణ భయం వెంటాడుతుంది. ఈ కణితులు కొన్ని మెదడు నుండి పుడితే మరికొన్ని కణితి లు మెదడుపై పై పొరల నుండి ఇంకా రకరకాల ప్రదేశాల నుండి పుట్టవచ్చు.

ఈ కణితులకు కారణాలు ఏమనగా - పర్యావరణ కారణాలు, జన్యుపరమైన కారణాలు, అనువంశిక కారణాలు, మొబైల్ రేడియేషన్ కారణాలు, ఇలా చాలా కారణాలు ఉంటాయి. ఇంతవరకు ఖచ్చితమైన కారణమైతే తెలియదు. లక్షణాలు ఏమనగా - భరించరానంత తలనొప్పి, దీర్ఘకాలికంగా తలనొప్పి ఉండటం, వాంతులు, తల తిరగడం, ఈ కణితులు మెదడులోని ఏ ప్రదేశంలో వస్తే ఆ ప్రదేశానికి సంబంధించిన ఆధీనంలో ఉన్న అవయవాలన్నీ పట్టు తప్పుతాయి, తల బరువుగా ఉండటం, ఫిట్స్ రావడం, కళ్ళు బైర్లు కమ్మడం, కళ్ళు మసకగా కనబడను, ఒక చెయ్యి ఒక కాలు లో నీరసం రావడం, స్పృహ తప్పి పడిపోవడం, తాగినవాడు లాగ నడవడం, మతిమరుపు, అయోమయంగా ఉండడము చూడడమో, చిన్న పిల్లల్లో అయితే తలనొప్పి, వాంతులు, తల సైజు పెరగడం సరిగ్గా ఫీడింగ్ తీసుకోకపోవడం జరుగుతుంది. మెదడు లో ప్రెషర్ పెరిగితే దానిని రైస్డ్ ఇంట్రా క్రేనియల్ టెన్షన్ అంటారు,

వ్యాధి నిర్ధారణ ఎలా అనగా - ఎంఆర్ఐ స్కాన్ గానీ సిటీ స్కాన్ గానీ చేయవలెను, 99 శాతం వరకు కచ్చితమైన ఫలితాలతో ఇది క్యాన్సర్ కణితా లేదా క్యాన్సర్ కానీ కణితా అని తెలియును మరియు ఎన్ఆర్ఐ స్పెక్ట్రోస్కోపీ అని పరీక్ష కూడా కలదు, దీనివల్ల బ్రెయిన్ ట్యూమర్స్ ఏ రకమైనది, లోపల ఏమైనా చీము చేరిందని తెలియును, ఈ మెదడులో కణితులు ఎన్నో రకాలు కానీ మెదడు లోపల పెరిగితే దానిని గ్లోమస్ అని మెదడు పై భాగంలో వచ్చే వాటిని మెనిజోమస్ అని అంటారు.

దీని చికిత్స నివారణ ఎలా అనగా - ఈ ఏర్పడిన ప్రదేశము మరియు లక్షణాలను బట్టి వైద్య చికిత్స ఉంటుంది. శస్త్ర చికిత్స వలన గాని రేడియోథెరపీ చేయడం వల్ల గాని, కీమోథెరపీ చేయడం వల్ల గాని, ఎంఆర్ఐ సిటి స్కాన్ చేయడం వలన ఖచ్చితంగా కణితి వివరాలు తెలియను. కణితి ఏ దేశంలో ఉన్నదో కూడా తెలియను. కణితి ఉన్న గ్రేడింగ్ బట్టి అనగా వన్ టూ త్రీ ఫోర్ బట్టి విధానం ఉంటుంది, అవసరమైతే పెట్ స్కాన్ చేస్తారు, ఒకవేళ కణితి సర్జరీ చేస్తే బయాప్సి రిపోర్ట్ కూడా అవసరం ఉంటుంది. ఇందులో చాలా అడ్వాన్స్డ్ మెథడ్స్ కూడా ఉన్నాయి, న్యూరో నావిగేషన్ మెదడు పద్ధతి, కి హోల్ బ్రెయిన్ సర్జరీ, రోబోటిక్ సర్జరీ, ఈ క్యాన్సర్ కణితులను ఒకసారి తొలగించినా మళ్ళీ మళ్ళీ వచ్చే అవకాశం ఉంది. ఇందులో ఎండోస్కోపిక్ మ్యాపింగ్, ఇమేజింగ్, స్టీరియోటాక్టిక్ పద్ధతి ఏది ఏమైనా ప్రారంభంలోనే గుర్తించి వైద్యుని సంప్రదిస్తే ప్రాణాంతకం కాకుండా కాపాడవచ్చు.

పై విధంగా సమాజ సేవలో భాగంగా డి పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా - కన్వీనర్ - ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు విపులంగా ఈ బ్రెయిన్ ట్యూమర్స్ లేదా మెదడులో కణితి లను గురించి వాటి కారణాలు, చికిత్స, లక్షణాలు, నివారణ, గురించి విపులంగా తెలిపారు.

## సీనియర్ సిటిజన్లకు స్వయం సహాయక చిట్కాలు

60+ సీనియర్ సిటిజన్లు సాధారణంగా ఈ క్రింది వాటిని అనుభవిస్తారు:

1. తింటూ ఉక్కిరిబిక్కిరి అవడం
2. మెడ నొప్పి
3. కాళ్ల నొప్పులు
4. పాదాలు జలదరించడం.

క్రింద ఇవ్వబడిన స్వీయ- సహాయ చిట్కాలు ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు వైద్యుడి వద్దకు వెళ్ళే ముందు సహాయపడతాయి.



**1. ఆహారం గొంతుకలో అడ్డుపడటం**

మీరు మీ "చేతులు పైకి" ఎత్తుతే చాలు.

మీ చేతులను మీ తలపైకి ఎత్తడం ద్వారా, మీ గొంతులో చిక్కుకున్న ఆహారం దానంతట అదే క్రిందికి పోతుంది.



**2. మెడ నొప్పి**

ఒక్కోసారి ఉదయం లేవగానే మెడనొప్పితో బాధ పడుతుంటారు. సరైన దిండును ఉపయోగించక పోవడం ఒక కారణం కావచ్చు. అటువంటి పరిస్థితిలో, మీరు మీ పాదాలను పైకి ఎత్తి, ఆపై మీ కాలివేళ్ళని లాగి, మీ పాదాలను గడియారపు సవ్యదక్షిణ వైపు లేదా అప్రదక్షిణ దిశలో కదిలించాలి.



**3. తిమ్మిరి**

మీ ఎడమ కాలుపై తిమ్మిరి ఉన్నప్పుడు, మీ కుడి చేతిని పైకి ఎత్తండి, మీ కుడి కాలులో తిమ్మిరి ఉన్నప్పుడు, మీ ఎడమ చేతిని పైకి ఎత్తండి. మీరు వెంటనే ఉపశమనం పొందుతారు.



**4. జలదరింపు అనుభూతి**

ఎడమ పాదం జలదరింపుగా ఉన్నప్పుడు, మీ కుడి చేతిని మీ పూర్తి శక్తితో ఊపండి, కుడి పాదం జలదరింపుగా ఉన్నప్పుడు, మీ ఎడమ చేతిని మీ పూర్తి శక్తితో ఊపండి.

# భువన కరణం

## పిల్లల మనస్సు గెలిచి, ఉత్తమంగా నిలిచి ..



**వినూత్న బోధనతో ఆకట్టుకుంటున్న ఉమాగాంధీ జాతీయస్థాయి అవార్డుకు ఎంపిక**

పుస్తకాల్లోని పాఠాలను పాటలు, కథలుగా మార్చి చెప్పడం ఆమె ప్రత్యేకత. ఆ వినూత్న బోధనతో విద్యార్థుల మనసుతోపాటు అనేక అవార్డులూ గెలుచుకున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 5న దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఆమే జీవీఎంసీ శివాజీనగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు డాక్టర్ మురహరరావు ఉమా గాంధీ. ఉత్తమ పురస్కారం అందుకుంటున్న నేపథ్యంలో ఏమన్నారో.. ఆమె మాటల్లోనే.

**అందరూ ఉపాధ్యాయులే:**

విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలంలోని ఆంజనేయపురం మా స్వగ్రామం. నేను పుట్టింది భీమిలిలో. నాన్న రామకేశవరావు గరివిడి మండలం కోడూరులో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. పిల్లలు ఇంటికి వచ్చి పాఠాలు చెప్పించుకునేవారు. వాళ్లతో నాన్నకున్న అనుబంధం చూసి ముచ్చటేసేది. ఆయన బోధన విధానం, సమాజంలో గౌరవం చూసి పెద్దయ్యాక ఉపాధ్యాయురాలిగా స్థిరపడాలని నిర్ణయించుకున్నా. మా తల్లిదండ్రులకు నలుగురం సంతానం. చెల్లి శ్రీకళ, తమ్ముళ్లు రమణమూర్తి, విద్యాసాగర్ అందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే.

**ఎంఫిల్‌లో బంగారు పతకం**

డిగ్రీ తర్వాత 1995లో తగరపువలసకు చెందిన పక్కి మురళీ రమేష్‌తో వివాహమైంది. తర్వాత బీఈడీ చేశా. 1998లో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించా. ఉద్యోగం చేస్తూనే ఎంఏ, ఎంఈడీ పూర్తిచేశా. 2010లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎంఫిల్ చేశా. పట్నాయకుని మోహన్ సాహిత్యంపై అధ్యయనం చేసి, బంగారు పతకం సాధించా. 'శీలా సుభద్రాదేవి కవిత్వం'పై పీహెచ్‌డీ చేసి 2016లో పట్టా అందుకున్నా. 2012లో ఓ ప్రమాదం జరగంతో ఆరు నెలలపాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. ఆ సమయంలో యోగా శిక్షణ తీసుకున్నా.

**అలా...ఆసక్తిగా...**

మావారు కేజీహెచ్‌లో టెక్నీషియన్‌గా పనిచేస్తుండటంతో 2005లో బదిలీపై విశాఖ వచ్చాను. అయిదేళ్లు రేసపువానిపాలెం పాఠశాలలో పనిచేశా. 2010 నుంచి శివాజీపాలెం ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్నా. కొవిడ్ సమయంలో రాష్ట్రంలోని కొందరు ఉపాధ్యాయులతో కలసి 'ఫ్రూట్స్' కార్యక్రమం రూపొందించాం. ఆన్‌లైన్ వేదికగా పిల్లలకు కథలు, గేయాలు, యోగా చెప్తే ఆసక్తిగా నేర్చుకునేవారు. విజయనగరం జిల్లా కొత్త మజ్జిపేటలో నా తొలి పోస్టింగ్. కొత్త పాఠశాల కావడంతో రెండు నెలలు గుడిసెలో నిర్వహించాం. పిల్లలు వచ్చినా సరిగా కూర్చునేవారు కాదు. చాలా అల్లరి చేసేవారు. బాగా ఆలోచించి వారి అల్లరినే పాటగా వినిపించా. వారికి నచ్చడంతో బుద్ధిగా కూర్చొని మళ్లీ మళ్లీ పాడమనేవారు. ఆ విధానం ఉపయోగపడటంతో ఎక్కడకు వెళ్లినా ఆ మార్గాన్నే కొనసాగిస్తున్నా.

**నాన్న ప్రోత్సాహంతో**

పిల్లల అల్లరి, ఇతర కార్యకలాపాలను గేయాలుగా మార్చి 'పాలపుంత' అనే పుస్తకం రాశా. తర్వాత పదనిసలు, రాధామాధవీయం, రాగమాల పుస్తకాలు రాశా. ఆనంద లహరి, ఆనంద వేదిక, బాల సాహిత్యం కార్యక్రమాలకు రాష్ట్రస్థాయిలో రిసోర్స్ పర్సన్‌గా పనిచేశా. 'బాల సాహిత్యం' కార్యక్రమానికి అవార్డు సాధించా. 2014లో జిల్లా స్థాయిలో, 2019లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నా. తాజాగా జాతీయస్థాయి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. దీంతో నా బాధ్యత మరింత పెరిగింది. నాన్న, నా గురువుల ప్రోత్సాహంతో ఈ స్థాయిలో ఉన్నా.

**ప్రధానితో...సమావేశం**

ప్రధానమంత్రి మోదీ దిల్లీలో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఇందులో ఉమాగాంధీ మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయవంతమైన సందర్భంగా సైన్స్ అండ్ టెక్నాలజీని దేశంలోని అన్ని పాఠశాలల్లో ప్రవేశ పెట్టాలని కోరారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీమతి ఉమామహేశ్వరి



ఈ సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శిష్టకరణ "కీర్తి కిరీటాలు"లో గమనించ దగిన వారు విజయనగరం జిల్లా, రేగిడి ఆముదాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయనిగా పనిచేస్తున్న బూరవెల్లి ఉమామహేశ్వరి గారు, ఈమె రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ వారు ఈనెల ఐదున విశాఖపట్నంలో నిర్వహించనున్న గురుపూజోత్సవ వేదికపై ఉమామహేశ్వరికి పురస్కార ప్రదానం చేయనున్నారు.

1998లో సెకండరీ గ్రేడ్ టీచర్ గా విధుల్లో చేరి, 2001 డిఎస్సీ ద్వారా బయోలాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా ఎంపికయ్యారు. 2018లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందారు.

2020లో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ జెఆర్సీ నోడల్ అధికారిణిగా పురస్కారం పొందారు.

ఈ సంవత్సరం సైన్స్ దినోత్సవం రోజు ఇండియాలో సారాభాయ్ టీచర్స్ సైంటిస్ట్ అవార్డుకు ఎంపికైనారు.

డిజిటల్ టెక్నాలజీని సైన్స్ బోధనలో విస్తృతంగా వినియోగిస్తున్నారు.

విద్యార్థులను భావిశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే క్రమంలో ఈ పాఠశాలలో అనేక సైన్స్ కి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయి లో జరిగే అనేక కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటు పాల్గొంటూ బహుమతులు సాధిస్తున్నారు.

గత సంవత్సరం ఐఐటి హైదరాబాద్ మరియు విజ్ఞాన్ భవన్ న్యూఢిల్లీ లో జరిగిన జాతీయ స్థాయి ఇన్స్పైర్ కి విద్యార్థులను తీసుకు వెళ్ళడం జరిగింది. ఈమె చేసిన సేవలు గుర్తింపుగా రాష్ట్ర గవర్నర్ పాఠశాలకు గోల్డెన్ ఇన్స్టిట్యూషన్ అవార్డును ప్రకటించారు.

'ఉమా సైన్స్ గురు' అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవసరమైన వీడియోలను 115వరకూ రూపొందించారు. సుమారుగా 2000 మందికి పైగా సబ్స్క్రైబర్లు ఉన్నారు.

జూనియర్ రెడ్ క్రాస్ విభాగంలో భాగంగా రెండుసార్లు మహా రక్తదాన శిబిరాలను విద్యార్థులచే నిర్వహింపచేశారు.

ఎన్జీసీ నోడల్ ఆఫీసర్ గా పాఠశాలలో గుడ్డ సంచులపంపిణీ, మొక్కలపెంపకం, స్వచ్ఛతే సేవ వంటి కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఈమెను రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రకటించింది.

ఉమామహేశ్వరి తండ్రి బూరవెల్లి త్రినాథరావు పాడేరు డెప్యూటీ కలెక్టర్ గా పని చేసియున్నారు. అమ్మ పద్మావతి గృహిణి. ఉమామహేశ్వరి భర్త బలివాడ వెంకటరమణ, ప్రస్తుతం శ్రీకాకుళంజిల్లా కొత్తూరు మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తూయున్నారు.

శ్రీకాకుళం వాస్తవ్యులైన ఉమామహేశ్వరి, ఎంఎస్సీని చెన్నై అన్నామలై యూనివర్సిటీలో, బి.ఇడి. ఉపాధ్యాయ శిక్షణను శ్రీకాకుళం గురజాడ కళాశాలలోనూ పూర్తిచేసారు.

ఆముదాలవలస మండలం తురకపేట, పాలకొండ మండలం పొట్లి, అర్దలి, బాలికోన్నత పాఠశాలందు పనిచేసి, ప్రస్తుతం రేగిడిఆముదాలవలస మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సేవలను 22యేళ్ళుగా కొనసాగిస్తున్నారు.

ఉమామహేశ్వరికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం రావడం పట్ల విద్యావేత్తలు, కమ్యూనిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భూగ్రహాన్ని కాపాడుదాం

*ఈ గణేష్ ఉత్సవాలలో అవకతవకలు, బలహీనతలు, దుబారా ఖర్చులు ప్రతి సంవత్సరం పెరుగుతునే వున్నాయి. గ్రహం రక్షణకై మట్టితో గణేష్ బొమ్మలు చేస్తూ ప్రచారం చేస్తున్న పిల్లలతో వారి అభిప్రాయాలను లేఖ ఈ సంచికలో పంచుకుంటున్నది.*

*- వందన ఆదివిష్ణు*

## పిల్లలు మట్టివినాయకులను తయారు చేయడంలో యు.ఎస్.ఎ సోదరుల సహాయం



చి.శ్రీనంద్ మరియు శ్రీకర్ ప్రతి సంవత్సరం హిందూ సేవక్ కిషోర్ శేఖర్ (హెచ్.ఎస్.ఎస్)కి హాజరవుతారు. అక్కడ పిల్లలు మట్టివినాయకులను తయారు చేయడంలో వీరు వారికి సహాయం చేస్తారు. ఇరువురు కిషోర్లు యువకులు.



వీరిరువురు యు.ఎస్.ఎ.లో న్యూయార్క్ లోనున్న డా. ఆరణి మరియు మనోజ్ పట్నాయక్ ల కుమారులు, శ్రీ క్రొవ్విడి రామశేషగిరి రావు & శ్రీమతి లక్ష్మీకాంతం ల (తల్లి వైపు) శ్రీ డబ్బీరు గణపతి పట్నాయక్ & శ్రీమతి ప్రేమ లత పట్నాయక్ ల(తల్లి వైపు) మనుమలు.



"భగవంతుడు మనకు ఒక గ్రహాన్ని మాత్రమే ఇచ్చాడు. ఆ గ్రహాన్ని మనం అన్నివిధాలా సాధ్యమైనంతవరకు రక్షించుకోవడం మన విధి అని భగవంతుని కోరిక ." అని శ్రీనంద్ అన్నారు.


(అనువాదం: విజయ కుమారి జె)

## శ్రీమతి వత్సలచే కార్యాలయంలో టెర్రాకోటా గణేశుల ఆన్ లైన్ వర్క్ షాప్

మనం చాలా విషయాలు ఇంటి నుండి నేర్చుకుంటాము మరియు నెమ్మదిగా అది మన జీవితాల్లోకి చొచ్చుకుపోతుంది మరియు తరువాత మరింత వ్యాప్తి చెందుతుంది.



మైదా లేదా మట్టితో వినాయకులను తయారు చేయడం 1990లో శ్రీమతి వత్సల గారు ఇంట్లోనే ప్రారంభమైంది. ఆమె పెద్ద సోదరి శ్రీమతి వనజా రావు గారు పదార్థం మరియు రూపంలో ప్రయోగాలు చేయడంలో ఆసక్తిని కలిగి ఉన్నారు. వీరిద్దరూ వైజాగ్‌కి చెందిన శ్రీ కుప్పిలి రాజా రామ్ మోహన్ రావు మరియు శ్రీమతి కె ఉమారావు దంపతుల కుమార్తెలు. జె.జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ నుండి కమర్షియల్ ఆర్టిస్ట్ మరియు 15 సంవత్సరాలకు పైగా గణేశుల తయారీలో ఉన్న వత్సలగారికి ఇది తరువాతి సంవత్సరాలలో అంతర్దృష్టి. ఇంతకుముందు ఆమె తన ఇంటి పూజ కోసం తయారు చేసేది మరియు నెమ్మదిగా ఆమె తన కుమార్తె పాఠశాల మరియు ఆమె అపార్ట్మెంట్ కాంప్లెక్స్ నుండి ఇతరులకు శిక్షణ ఇవ్వడం కోసం ప్రత్యక్ష వర్క్‌షాప్‌లను నిర్వహించడం ప్రారంభించింది. ఆమె కళ చాలా మందికి చేరువైంది మరియు మార్కెట్‌లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణేశులను తగ్గించడానికి ఒక చిన్న మార్గంగా ఉపయోగపడింది ఇది ఆమెకు అపారమైన సంతృప్తిని ఇచ్చింది. ఆమె తయారుచేసిన విగ్రహాలు టెర్రకోట మట్టితో తయారు చేయబడ్డాయి, వీటిని ఒక





బకెట్ నీటిలో సులభంగా కరిగించవచ్చు, వీటిని మొక్కలకు నీరు పెట్టడానికి తిరిగి ఉపయోగించవచ్చు. కోవిడ్ మహమ్మారి తర్వాత, ఆమె తన గణేశ ఉద్యమాన్ని ఆపలేదు మరియు ఆన్‌లైన్ తరగతుల ద్వారా ఆమె మార్గం సుగమం చేసింది.

తర్వాత ఆమె కార్యాలయంలో (ఎక్వెంచర్ కన్సల్టింగ్) సీనియర్ కార్పోరేట్ కమ్యూనికేషన్స్‌గా కూడా ఆమె పండుగల కోసం కుటుంబ తరగతులను ప్రోత్సహించింది. ఆమె కూడా ఒకసారి తన ఫామ్‌హౌస్‌లో వాటిని తయారు చేసింది. ఇక్కడ 'లేఖ' నిర్వహించిన జూమ్ మీటింగ్ ద్వారా తన తాజా గణపతి పూజను షేర్ చేసారు.

ఈ ఉద్యమం ఇప్పుడు చాలా ఇళ్లలో వ్యాపించింది మరియు మరింత విస్తరించాలి అనేది మా హృదయపూర్వక కోరిక.

(అనువాదం: అవిలాల శ్రీధర్)

## పాత రోజుల పండుగను గుర్తు చేసుకుంటున్న సీనియర్ సిటిజన్

పాత రోజులలో వినాయక చవితి రోజు పురుషులు, స్త్రీలు కలిసి పూజ సామగ్రిని అమర్చి విఘ్నేశ్వరునికి ఇష్టమయిన ప్రసాదములయిన ఉండ్రాళ్ళు, కుడుములు, పాలతాలికులు చేసి వినాయకుని పూజించేవారు. గణేష్ పూజ మగవారు చేసే పూజ గా పరిగణించబడేది.

నా చిన్న తనములో, దాదాపు 1948లో, ఇంటి వద్దే గణేష్ మట్టి విగ్రహాన్ని తయారుచేసే వాడిని. ఒకోసారి బంక మట్టితో గానీ, ఎర్ర మట్టితో గానీ చేసిన అచ్చు గణపతిని కొనే వాళ్ళం. ఇంత సాధారణమైన పవిత్రమైన పూజ మెల్ల మెల్లగా యీ రోజుల్లో ఒక ఆడంబరమైన ఘనమైన పూజ గా రూపుదిద్దుకుంది.

నిజానికి మేము చుట్టు పక్కల ఉన్న తోటల లోకి వెళ్లి పూజాక్రమం లో చెప్పినట్టుగా పత్రి కోసుకొని వచ్చేవాళ్ళం. మేము పత్రి తో పూజ చేస్తుండగా మా నాన్నగారు స్వర్గీయ శ్రీ కె.వి.రమణయ్య పట్నాయక్ శ్లోకాలు చదివి కథ వినిపించేవారు. అమ్మ స్వర్గీయ శ్రీమతి సుందరమ్మ పూజా సామగ్రి ని అందిస్తూ, నైవేద్యానికి కావాలసిన ప్రసాదమును అమర్చి పెట్టేది.

*- కుప్పిలి రాజా రామ్ మోహన్ రావు, వైజాగ్*
*రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్, జియోఫిజిక్స్, ఓ.ఎన్.జి.సి.*



(అనువాదం: జలజ బెహరా)

# ఐక్యవేదిక విశేషాలు

## శిష్ట కరణం ఐక్యవేదిక - ఒక యథార్థ ప్రపంచ వేదిక

### వెబ్ సైట్




https://skiv.online

2021 లో ఉగాది రోజున ప్రారంభించిన మన వెబ్ సైట్ శిష్టకరణ సమాజ విశేషాల ఒక భారీ భాండాగారం. ఇందులో తాజా వార్తలు, వివిధ సంఘాల కార్యకలాపాలు, ప్రముఖుల వ్యక్తిత్వవర్ణన, మన చారిత్రక విషయాలు, మరెన్నో ఇతర విశేషాలు క్రమం తప్పకుండా అప్డేట్ చేయబడుతున్నాయి.



వెబ్ సైట్ కు సంబంధించిన ఏవైనా వివరాలకు **భరత్ వికాస్** (82976 71717) ను సంప్రదించండి.

### ఫేస్ బుక్ పేజీ

https://www.facebook.com/sistakaranam.community

నవంబర్ 2020 లో మన ఫేస్ బుక్ పేజీని ప్రారంభించడం ఐక్యవేదిక మొదటి డిజిటల్ ప్రయత్నాలలో ఒకటి. నేడు వందలాది మంది ఫాలోవర్స్ ఉన్న ఈ పేజీ, మన చుట్టూ జరిగే వివిధ సంఘటనలపై తరచూ పోస్టులు పెట్టే క్రియాశీల పేజీ.






ఫేస్ బుక్ పేజీకి సంబంధించిన వివరాలకు **యజ్ఞ వివేక్** (6301856878) ను సంప్రదించండి.

### వివాహ వేదిక

https://skiv.online/VivahaVedika

మన వెబ్ సైట్ లో భాగమైన వివాహ వేదిక ఇప్పుడు 500కు పైగా ప్రొఫైల్స్ తో, విలక్షణ మైన సెర్చ్ ఫీచర్లు, వినియోగదారులు నేరుగా ప్రొఫైల్స్ అప్ లోడ్ చేసే సదుపాయాన్ని కలిగి ఉంది.






వివాహ వేదికకు సంబంధించిన ఏవైనా వివరాలకు **నరేష్ దశమంత్రి** (96405 67625)ను సంప్రదించండి.




## మునుపటి లేఖ సంచికలు ఎక్కడ దొరుకుతాయి?

ఐక్యవేదిక వెబ్ సైట్ లో

**లేఖ ఆర్కైవ్స్ లో**



## లేఖ టీం ని ఎలా సంప్రదించాలి?

**lekha@skiv.online**

కు ఇమెయిల్ పంపించండి.

లేదా సంపాదకీయ బృందం సభ్యులకు కు కాల్ చేయండి.

## ఈ నెలలో ఐక్యవేదిక సభ్యుల పుట్టినరోజులు



**ఆర్తి పట్నాయక్**
**అక్టోబర్ 12**



**మంత్రి నరసింహారావు**
**అక్టోబర్ 23**

పుట్టినరోజు శుభాకాంక్షలు !!!

## లేఖ సంపాదకీయ బృందం



ముఖ్య సంపాదకులు
జన్నుమహంతి వెంకట చంద్రబాబు
80748 00939



గౌరవ సంపాదకులు
సదాశివుని లక్ష్మణ రావు
92477 83307



ముఖ్య ప్రచురణ కర్త
ఆదివిష్ణు వందన
80560 18566



ఉప ప్రచురణ కర్త
దశమంతరావు శిల్ప



ఉప సంపాదకులు
కరకవలస రవి
96522 33372



సహ సంపాదకులు
మంత్రి నరసింహారావు
87127 15448



సహ సంపాదకులు
ఆర్తి పట్నాయక్
83191 11213



స్థాపక ప్రచురణ కర్త
శేఖరమంత్రి నరహరినాథ్
98814 03533